# కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం


2వ పేజీలో...

ఎస్ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీ

నాగపూర్ టూ అమరావతి హైవే అలైన్‌మెంట్ మార్చాలి

పోలీసులకు అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతులకు మధ్య తోపులాట

పోరాటాల గడ్డ ఖమ్మంలో ఇట్లాంటి ఆటలు సాగవు...

సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు హెచ్చరిక

అలైన్‌మెంట్ మార్చకపోతే మహోత్సవం నిర్వహిస్తాం...

సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 17, ఆగష్టు 2023 16 పేజీలు

# పొంగులేటికి.. బిగ్ షాక్



**భద్రాచలం, ప్రభాతవార్త :** వర్షాకాలం వచ్చిందంటే కప్పలు కప్పగంతులేస్తాయి.. అదే మాదిరిగా ఎన్నికల సమయం వచ్చిందంటే రాజకీయ నాయకులు పార్టీలు మారడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియే. భద్రాచలంలో ప్రముఖ వైద్యనిపుణుడు .. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆది నుండి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ నాయకులు తెల్లం వెంకట్రావు కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం సీఎం కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు స్వయంగా ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బిగ్ షాక్ ఇచ్చినట్లు అయ్యింది.

టిక్కెట్ హామీతో నేడు గులాబీ గూటికి చేరనున్న తెల్లం...?

భద్రాద్రి జిల్లాలో మరికొందరిపై బీఆర్ఎస్ గురి

తెల్లం నిర్ణయంతో పొంగులేటి శిబిరంలో గుబులు

కార్యకర్తల అభీష్టం మేరకే బీఆర్ఎస్‌లో చేరిక : తెల్లం

## హస్తానికి స్వస్తి.. కారుతోనే దోస్తీ..

2014వ సంవత్సరం ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డా. తెల్లం వెంకట్రావు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. అప్పటి నుండి ఒక పక్క వైద్య వృత్తిని నిర్వహిస్తూ .. మరోపక్క తనదైన శైలీలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడిగా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాడు. 2018వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుండి బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పనిచేశారు. ఇటీవల కాలంలో పొంగులేటి


2 లో..

బీఆర్ఎస్ పార్టీని విభేధించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తను కూడా పొంగులేటితో కలిసి గత రెండు నెలల క్రితం ఖమ్మంలో జరిగిన జనగర్జన బహిరంగ సభలో రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం

# ఆదిలోనే.. అమంగళం



## చల్లగా జారుకుంటున్న పొంగులేటి వర్గీయులు

రానున్న రోజుల్లో మరిన్ని కుదుపులు

చేరికల సాక్షిగా చిన్నబోతున్న హస్తం

కొత్త కాంగ్రెస్- పాత కాంగ్రెస్‌లా రెండు వర్గాలు

నిండా మునుగుతున్నా చోద్యం చూస్తున్న సీనియర్‌లు

రంగు వెలిసింది. రాజకీయాల్లో రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవన్న సత్యం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కాస్త ఆలస్యంగా బోధ పడింది. ఖమ్మం జిల్లాలో నూతన చేరికల సాక్షిగా ఇప్పటికే రెండు ముక్కలుగా చీలిపోయిన కాంగ్రెస్ కొత్త కుంపటితో తన ఇంటిని తానే తగలబెట్టు కుంటోంది. కొత్తగా చేరిన వారిలో ఒక్కొక్కరు తిరుగుముఖం పటుతుండటంతో చిన్నబోవడం చేతి పార్టీ వంతయింది. నాయకులు ఎన్ని పార్టీలు మారినా క్యాడరే కంచుకోటగా జిల్లాలో తిరుగులేని విజయాలు నమోదు చేసుకున్న ఆ పార్టీ ప్రస్తుతం మాత్రం నానాటికి కళతప్పుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం


2 లో..


16వ పేజీలో...

## ఓటుహక్కు వినియోగంపై అవగాహనా కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

# తెలంగాణాలో అధునాతన ఆయిల్ రిఫైనరి

అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రంలో అందునా ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో తొలిసారిగా ప్రభుత్వ రంగ సంస్థ అజమాయిషీలో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీని స్థాపించబోతున్నామని, ఛైర్మెన్ కంచర్ల.రామకృష్ణారెడ్డి ప్రకటించారు. బుధవారం నాడు ఆయన స్థానిక ఫ్యాక్టరీ కార్యాలయంలో తనను కలిసిన కొందరు విలేకర్లతో మాట్లాడారు. రూ. 255 కోట్ల అంచనా ప్రతిపాదనలతో డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) సిద్ధమైందని, జాతీయ పాడిపరిశ్రమాభివృద్ధి బోర్డు (ఎన్‌డిడిబి) వారి ఆర్థిక సహాయంతో ఈ మహత్కార్యం సాకారం కాబోతున్నదని రెడ్డి వివరించారు. మరో 15 రోజుల్లో దీనికి సంబంధించిన తంతు పూర్తవుతుందని,


2వ పేజీలో...

రూ.255 కోట్లతో డిపిఆర్ సిద్ధం

సిద్దిపేట కేంద్రంగా సమస్త ఆయిల్‌పాం ఉప ఉత్పత్తులు

టిఎస్ ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్

# పొంగులేటికి బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి..)

పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన స్థానికంగా డీసీసీ అధ్యక్షులు, సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను కాదని తనకు ఎమ్మెల్యే టిక్కెట్ రాదని ఆవేదన చెందుతున్న వెంకటరావును మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెంట పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు తీసుకెళ్ళి సంప్రదింపులు జరిపారు. అనంతరం హరీష్‌రావుతో సంప్రదింపులు జరిపి భద్రాచలం అసెంబ్లీకి టిక్కెట్ ఇస్తామని స్పష్టం చేసినట్లు సమాచారం. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్యను కూడా తిరిగి బీఆర్ఎస్ పార్టీకి రావాలని సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌గా పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న తెల్లం వెంకట్రావు వెమ్మట కాంగ్రెస్ పార్టీలోకి ఆనాడు వందలాది మంది కార్యకర్తలు చేరారు. అయితే ఇటీవలే పార్టీ మారిన అనేక మంది కార్యకర్తలు వెంకట్రావు నిర్ణయంతో అయోమయానికి గురవుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా అనేకమంది సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ విడిచేటప్పుడు ఎవరిని సంప్రదించారు ..? మరలా పార్టీలోకి రావడానికి ఎవరి అనుమతి కోరారు ..? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి నేడు భద్రాచలం డివిజన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

**–తెల్లం నిర్ణయంతో పొంగులేటి శిభిరంలో గుబులు**

బుధవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు .. కాంగ్రెస్ పార్టీ నాయకుడు .. తెల్లం వెంకట్రావు పార్టీకి, తన రాజకీయ గురువు శ్రీనివాసరెడ్డి షాక్ ఇస్తూ తాను గురువారం సీఎం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు స్వయంగా ప్రకటించడంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా శ్రీనివాసరెడ్డి శిభిరంలో గుబులు మొదలైంది. బీఆర్ఎస్ పార్టీని వ్యతిరేకిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు చెందిన ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని శపథం చేసిన పొంగులేటి ఛాలెంజ్‌ను సవాళ్‌గా తీసుకున్న అధికార పార్టీ వ్యూహానికి పదును పెట్టి ఎవరికైతే ఎమ్మెల్యే టిక్కెట్ దక్కదని సందిగ్ధంలో ఉన్నారో వారిని .. తిరిగి సొంత పార్టీకి చేరాలని కసరత్తులు సిద్ధం చేసింది. ఇందులో జిల్లా మంత్రి ప్రధాన పాత్ర పోషించి సఫలీకృతులయ్యారు. మరొక అభ్యర్థి అయిన కోరం కనకయ్యను కూడా సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. వీరితో పాటు బీఆర్ఎస్‌లోకి ఊహించని స్థాయిలో భారీ చేరికలు ఉంటాయని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**కార్యకర్తల అభీష్టం మేరకే బీఆర్ఎస్‌లో చేరిక ...తెల్లం**

భద్రాచలం నియోజకవర్గ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.తెల్లం వెంకట్రావు ఇటీవల రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని రెండు నెలలు గడువకముందే కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి గురువారం సీఎం కేసిఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగడానికి కార్యకర్తలు సహకరించడం లేదని, కార్యకర్తలు అభీష్టం మేరకే నడుకుంటేనే నాయకుడిగా కొనసాగుతానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు కార్యకర్తలు, ప్రజలు ఆకర్షితులయ్యారని ప్రజాభీష్టం బీఆర్ఎస్ వైపునే ఉందని, అంత ప్రజాధారణ కలిగిన పార్టీని విడిచి తప్పు చేశానని తన తప్పును సరిచేసుకుని కార్యకర్తల అభీష్టం మేరకు తిరిగి సొంతగూటికి చేరుతున్నట్లు తెలియజేశారు.

# ఆదిలోనే అమంగళం

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆది నుండి బలమైన పునాదులు కలిగిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో తన సత్తా చాటుకునే పరిస్థితి లేకుండా పోయింది. ప్రతి ఎన్నికల్లోనూ హస్తం హవాను రుజువు చేస్తూనే ఉన్నారు. కాగా ఇటీవల ఆ పార్టీలోకి వలసల జోరు పెరగడంతో పాటు బీఆర్ఎస్ బహిష్కృత నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఆపార్టీ మరింత బలపడుతుందన్న అధిష్టానం ఆశలకు ఆదిలోనే అమంగళంలా రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతు న్నాయి. ముఖ్యంగా ఏ నాయకుడి వల్ల పార్టీ మరింత బలపడుతుందని ఆ పార్టీ పెద్దలు ఊహించుకున్నారో అందుకు భిన్నంగా పరిస్థితులు మారుతున్నాయి.

ప్రధానంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరక ముందు కూడా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని రీతిలో గత ఎన్నికల్లోనూ తన సత్తా చాటింది. యావత్ తెలంగాణలో కారు పార్టీ జోరుగా ఉన్న సమయంలోనూ ఖమ్మం జిల్లాలో మాత్రం కాంగ్రెస్ మారోమారు తన బలాన్ని నిరూపించుకుంది. ఈ నేపథ్యంలో పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వమని శపథం చేయడంతో కాంగ్రెస్ క్యాడర్‌లో మరింత జోష్ పెరిగింది. నాయకుల బలంతో కాకుండా క్యాడర్ బలంతో ఇన్నాళ్లా సత్తా చాటుకుంటూ వచ్చిన ఆ పార్టీలో పొంగులేటి చేరడంతో పాటు తన అనుచరులకు పార్టీలో చేరకముందే టిక్కెట్లు ప్రకటించడంతో పాత క్యాడర్‌లో ఆయన చేరిక నాటి నుండే అభద్రత భావం ఏర్పడింది. దీంతో కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్‌లా జిల్లాలో ఆపార్టీ రెండు ముక్కలుగా చీలిపోయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నావను కొత్తగా ఆ పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డే విజయతీరాలకు చేరుస్తారని కొద్దో గొప్పో ఆశలతో ఉన్న కాంగ్రెస్ క్యాడర్‌కు పొంగులేటి వర్గంలోని ప్రధాన అనుచరులే చల్లగా ఒక్కొక్కరు జారుకుంటుండటం మింగుడుపడని వ్యవహారమైంది. తాజాగా ఇటీవల పొంగులేటి ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ సమక్షంలో ఖమ్మం సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేత తెల్లం వెంకట్రావు నెలన్నర రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్ పార్టీకి, పొంగులేటికి గుడ్‌బై చెప్పి తిరిగి బీఆర్ఎస్‌లో చేరడం భారీ షాక్‌గా మారింది. మారోవైపు పొంగులేటి ప్రధాన అనుచరుల మరో ఇద్దరు కూడా నేడో రేపో సొంత గూటికి వెళ్లే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తుండటం కాంగ్రెస్ శిబిరంలో కలకలం రేపుతోంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంతో మంది నేతలు వెళ్లిపోయిన ఆత్మస్థైర్యంతో పనిచేసిన క్యాడర్ తాజాగా కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేరుస్తాడన్న భారీ ఆశలతో పొంగులేటిపై విశ్వాసం పెంచుకున్న క్యాడర్‌కు ఆయన అనుచర వర్గం నుండే కుదుపులు ప్రారంభమవడం జిల్లా రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇప్పటి వరకు ఎన్ని రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నా చెక్కు చెదరని కాంగ్రెస్ తాజా రాజకీయ పరిణామాలతో యావత్ పార్టీపై పొంగులేటి ప్రభావం పడటాన్ని ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతు న్నాయి. పొంగులేటి చేరికతో లాభం జరిగే మాట ఎలా ఉన్నా పార్టీ నుండి నియోజకవర్గ అభ్యర్థులే వెళ్లిపోతుండటం వ్యక్తిగతంగా పొంగులేటికి చిన్న నష్టమే అయినప్పటికి కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఇది చరిత్రలో లేని పరాభవంగా చెప్పవచ్చు. అయితే ఇంత జరుగుతున్నా పార్టీ సీనియర్‌లుగా ఉన్న రేణుకాచౌదరి, భట్టి విక్రమార్క వంటి నాయకులు మౌనం వీడకపోవడం, పొంగులేటితో ఆ పార్టీకి వచ్చిన పొంగు తగ్గటమే కాకుండా పార్టీకే తీవ్ర నష్టంగా మారిన నేపథ్యంలోనూ అధిష్టానం ఖమ్మంపై దృష్టి సారించకపోవడం ఆ పార్టీ శ్రేణులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# తెలంగాణాలో అధునాతన ఆయిల్ రిఫైనరి

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకోసం ఒక ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం అహ్మదాబాద్ వెళుతున్నదన్నారు. 2025 సంవత్సరాంతానికల్లా ఈ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని, కేవలం ఇందులో ముడిపామాయిల్‌ని గానుగ ఆడటమే కాకుండా, అసలు ఈ వ్యవసాయోత్పత్తి నుంచి తయారయ్యే మొత్తం 16 రకాల "ఉప ఉత్పత్తులను" ఒకే యూనిట్‌లో తయారుచేసి, మార్కెటింగ్ చేయడం జరుగుతుందని, సమాఖ్య చరిత్రలోనే ఇది అతి పెద్ద ఎచ్చీవ్‌మెంట్‌గా ఛైర్మెన్ అభివర్ణించారు. ఆయిల్‌పాం అంటే కేవలం వంటనూనె అని మాత్రమే చాలామందికి తెలుసునని, కానీ దీని నుంచి వంటనూనెలతో పాటు, బయోడీజిల్, డిమక్, సాల్వెంట్స్, వంటి ఆర్థిక ప్రయోజనాలను ఎన్నింటినో, పొందేందుకు భారీ ప్రాసెసింగ్‌ని చేపడుతున్నట్లు తెలిపారు. ముడి పామాయిల్ (క్రూడాయిల్) తీసి, దాన్ని ఇతరత్రా అనేక రిఫైనరీలకు అమ్మి, వారినుంచి తిరిగి వంటనూనెలను మనం ఇప్పటిదాకా కొనుగోలు చేసి, మార్కెటింగ్ చేసేవారమని, ఇకనుంచీ ఈ రంగంలో మనం స్వయంసమృద్ధిని సాధించినట్లవుతుందన్నారు. దీన్ని "ఆయిల్‌ఫెడ్ కాంప్లెక్స్" అని నామకరణం చేశామని, ఇంతపెద్ద యూనిట్‌ని నడిపేందుకు అవసరమయ్యే ఇంజనీర్లకు, ఇతరత్రా సాంకేతిక నిపుణులకు పెద్ద ఎత్తున అప్పుడే శిక్షణా కార్యక్రమాలను కూడా తమ సమాఖ్య చేపట్టిందని అన్నారు.

**40 వేల ఎకరాల సాగు లక్ష్యం :**

రాబోయే రోజుల్లో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడున్న విస్తీర్ణానికి అదనంగా మరో 45వేల ఎకరాల్లో పామాయిల్ సాగుని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12వేల ఎకరాల్లో పంట సాగు ఉండగా, దీనికితోడు మరికొంత విస్తీర్ణం తోడైనా ఇబ్బంది లేకుండా ఈ సాగుద్వారా వచ్చే ఉత్పత్తులను గానుగ ఆడేందుకు అవసరమైన ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడానికి అన్ని ఏర్పాట్లూ చేశామని, అప్పారావుపేట ఫ్యాక్టరీలో రోజుకి 1800, అశ్వారావుపేటలో 1200 టన్నుల ఎఫ్ఎఫ్‌బి గానుగ ఆడేందుకు ఎక్స్‌పాన్షన్ శరవేగంగా సాగుతున్నదని పునరుద్ఘటించారు. అశ్వారావుపేటలో ప్రత్యేక బాయిలర్, టర్బయిన్, స్థాపిస్తున్నందున ప్రాసెసింగ్ ఇంతకు ముందుకన్నా అధునాతనంగా ఉండబోతున్నదని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎక్కడైతేనేం తెలంగాణా భూభాగంలో ఆయిల్‌ఫెడ్‌కి రూ.1000 కోట్లకు పైగా స్తిరాస్థులున్నాయని, రాజేంద్రనగర్ లో కొత్తగా నాలుగెకరాల్లో పెట్టబోయే రిఫైనరి–ప్యాకింగ్ యూనిట్ తో పాటు, ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లో బస్ భవన్‌కి ఎదురుగా నిర్మింపతలపెట్టిన కార్పొరేట్ హెడ్ ఆఫీస్, ఈ ఆస్తులు అదనమని ఛైర్మెన్ సగర్వంగా ప్రకటించారు.

**పోడు భూములకూ త్వరలో సీడ్‌లింగ్స్ :**

కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పోడు భూముల్లోకూడా పెద్దఎత్తున పామాయిల్ సాగుకోసం తాము దృష్టిపెట్టామన్నారు. ఐతే సాంకేతిక కారణాల చేత వెబ్‌సైట్‌లో ఈతరహా రైతుల వివరాల నమోదు ప్రక్రియ పూర్తికాగానే మొక్కల పంపిణీ చేపడతామని హామీ ఇచ్చారు. దీనికోసం హార్టికల్చర్ విభాగంతో కూడా సమన్వయపరచుకుని ముందుకు వెళుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. డివిజినల్ మేనేజర్ ఆకుల.బాలకృష్ణ నాయకత్వంలో అప్పారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్, ఇతర సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని, వీరి సేవలు మరువలేనివని, భవిష్యత్తులో వీరిపై మరింత భాధ్యతలు ఉంటాయని, వీరు యువకులు కాబట్టి సమర్థవంతంగా ఫెడరేషన్‌ని ముందుకు తీసుకువెళతారని ఆకాంక్షించారు.

# కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి..)

**ఖమ్మం , ఆగస్టు 16, ప్రభాతవార్త ః**

నాగపూర్ టూ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం గతవారం ఖమ్మం జిల్లా పరిధిలోని రఘునాథపాలెం మండలంలో చేపట్టిన నిర్బంద సర్వేని వ్యతిరేకిస్తూ, అంత క్రితం కొదుమూరు, వందనం గ్రామాల్లో పోలీస్ పహార మధ్య నిర్వహించిన సర్వేకి వ్యతిరేకంగా నాగపూర్ టూ అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అలైన్‌మెంట్ మార్చాలని భూనిర్వసిత జేఏసీ అఖిలపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. నిర్బంద సర్వేస్ సిగ్గుచేటు అంటూ ఎస్ఆర్ గార్డెన్ నుండి నినాదాలు చేస్తూ రైతు జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల నాయకలు , రైతులు పెద్ద ఎత్తున ప్రదర్శనగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ఒక్కసారిగా రైతులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్ళేందుకు యత్నించారు. అప్పటికే పోలీసులు కలెక్టరేట్ వద్ద బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. టార్కెట్లు పెట్టి కలెక్టరేట్ గేట్లను మూసివేశారు. కలెక్టరేట్ లోనికి వెళ్ళే అందుకు యత్నించిన రైతులను రాజకీయ పార్టీల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. తోపులాటకు దారితీసింది. కలెక్టరేట్ గేటు బయట ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రంమలో సీపీఎం రాష్ట్ర కార్యదర్వి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులు మాట్లాడుతూ.... రైతుల భూ పోరాటం తీవ్ర స్ధాయికి చేరిందని రైతులు చూపించే తెగువ, ధైర్యంతోనే పోరాటం విజయం సాధిస్తుందన్నారు. రైతుల పోరాటానికి సీపీఎం పార్టీ పూర్తిగా మద్దతిస్తుందన్నారు. రైతులు చట్ట విరుద్దంగా వ్యవహరించడం లేదని, ప్రభుత్వమే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు. రైతు పోరాట వీధి పోరాటం కాదని, చట్టబద్ధమైన పోరాటమన్నారు. 90శాతం మంది రైతులు అంగీకరిస్తేనే ప్రభుత్వం రైతుల నుండి భూమిని తీసుకోవాలని చట్టంలో ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలైన్‌మెంట్ మార్పు విషయంలో చొరవ తీసుకోని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రైతు పోరాటం ఎవ్వరికి వ్యతిరేకం కాదన్నారు. రైతను చిన్నచూపు చూస్తున్నారని పోలీసులతో ఇబ్బంది పెడితే ఖమ్మంను స్థంబింప చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనకు ఖమ్మంలో రైతుల జోలికోస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఖమ్మం ఫౌరుషం చూపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్ల కార్యదర్వి గోకినపల్లి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా నాయకులు కొండపాల కరుణాకర్‌లు రైతులకు మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, సీపీఎం, సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిలు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘాల నాయకులు కొడపర్తి గోవిందరావు, బొంతు రాంబాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్‌రెడ్డి, రైతు జేఏసీ నాయకులు తక్కెలపాటి భద్రయ్య, వేములపల్లి సుధీర్, నాగండ్ల శ్రీదర్, మందనపు రవీందర్, వేముల సతీష్, పెంట్యాల వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ నాయకులు ఎస్‌డి జావిద్, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, రైతు సంఘాలు, మహిళా సంఘాలు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు, యువజన సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా నిబంధనలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా సుమారు 15 యూనియన్ల సంబంధించిన 90 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. రాత్రి, పగలు ప్రజలకు సేవలు అందిస్తున్న ఆటో డ్రైవర్‌లకు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. భద్రాచలం పట్టణంలో భారీ వాహనాల రవాణా పెరిగినందున రోడ్లపై ఆటోలను ఇష్టారాజ్యంగా నిలపకూడదని, ఒకవేళ అలా నిలిపివేస్తే జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు అందరూ ప్రయాణీకులతో మర్యాదగా వ్యవహరించి, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఆటోలలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# కొండాయి వరదల్లో మరణించిన వారికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా

## డిడిఆర్ఎఫ్ సేవలు అభినందనీయం

## సహాయక చర్యల్లో అద్భుతంగా పనిచేసిన కలెక్టర్, ఎస్పీ

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** జులై నెలాఖరులో కురిసిన వర్షాలకు వచ్చిన వరదల్లో చిక్కుకొని మృతి చెందిన కొండాయి గ్రామ ప్రజలకు ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేసి ఆదుకున్నట్లు స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. వరదల్లో ఎక్కువ ప్రాణ నష్టం జరగకుండా వరద సహాయక చర్యల్లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం చురుకుగా పాల్గొని డిడిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే వరద ప్రాంతాల్లో మోహరించి జిల్లా ఎస్పీ స్వయంగా వరద సహాయక చర్యల్లో పాల్గొనడం అమోఘమని, జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు జిల్లాలోని పరిస్థితిని చక్కబెట్టడం అభినందనీయమని ఆమె తెలిపారు. ముఖ్యంగా ముత్యం దారా జలపాతంలో వద్ద 82 మంది వరదల్లో చిక్కుకుపోగా ఎస్పీ రాత్రంతా పోలీసులతో అక్కడే ఉండి సురక్షితంగా రక్షించడం, కొండాయి ప్రజలను అక్కున చేర్చుకుని వారికి ప్రభుత్వం ద్వారా అందించబడే ఆహారం దగ్గరుండి వారికి అందించడం వారికి ప్రజల పట్ల ప్రేమ, తన విధుల పట్ల గౌరవం కనబడుతుందని అన్నారు. ఎక్కడలేని విధంగా జిల్లా విపత్తు రక్షణ బృందాన్ని ఎస్పీ స్వయంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు జిల్లా ప్రజలను ఒక కన్న తల్లివలే కాపాడుకుంటున్నారని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బీసీ బందు చెక్కులు, వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించబడిన ధ్రువపత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కవిత, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ఐటిడిఏ పీఓ అంకిత్, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీలు గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, విజయ నాగరాజు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు వలీయాబీ, డీపీఓ వెంకయ్య, డిఆర్డీఓ నాగ పద్మజ, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, డీఈఓ జి. పాణిని, సీఈఓ ప్రసూనా రాణి తదితరులు పాల్గొన్నారు.

### పౌర్ణమి జీవితంలో వెన్నెల తీసుకువచ్చిన మంత్రి సత్యవతి

**రూ. 80 వేలతో ఎలక్ట్రిక్ వీల్ చైర్ అందజేత**

పుట్టుకతోనే పోలియో వ్యాధితో బాధపడుతూ చిన్ననాడే గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి ఎందిన ఐదేళ్ల పౌర్ణమి చిన్ననాడే తల్లిని కోల్పోయింది. తన తండ్రి తన బాధ్యత మరిచిపోవడంతో పదమూడేళ్ల పౌర్ణమి నానమ్మతో పాటు తన సోదరి జ్యోతి సహాయంతో విరగిన చక్రాల కుర్చీలో స్కూల్‌కు వెళుతుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మంత్రి సత్యవతి రాథోడ్ రూ. 80 వేలతో ఎలక్ట్రికల్ వీల్ చైర్ తో పాటు వికలాంగుల పెన్షన్‌ను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆ చిన్నారి కుటుంబ సభ్యులు మంత్రి సత్యవతి రాథోడ్‌కు, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# గాంధీజీ చూపిన బాటలో నడవాలి



**ప్రభాతవార్త– హన్మకొండ:** గాంధీజీ చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. మంగళవారం నాడు కలెక్టర్ గాంధీ చిత్రాన్ని ప్రదర్శిస్తున్న ఆసియన్ మాల్ స్క్రీన్–01లో విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రాన్ని కొద్ది సేపు తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల 14 నుండి ఈ నెల 24వ తేది వరకు జిల్లాలోని 7 సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మగాంధీ చలన చిత్రాన్ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తొలి రోజు 2952 మంది విద్యార్థిని విద్యార్థులు గాంధీ చిత్రాన్ని వీక్షించడం జరిగిందని తెలిపారు.

రెండవ రోజు 2724 మంది విద్యార్థులు గాంధీ చిత్రన్నా చూడడం జరిగిందని అన్నారు. ఈ నెల 15, 20 తేదీలు ప్రభుత్వ సెలవులలో మినహాయించి ఈ నెల 24వ తేది వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన ఉంటుందని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల, ఉపాధ్యాయులు యాజమాన్యాలు తమ విద్యార్థులందరు చిత్రాన్ని వీక్షించాలని అన్ని చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు.

# పాఠశాలల దత్తతకు దాతలు ముందుకు రావాలి

## దాతలు అందించిన 32సైకిళ్లను విద్యార్థునిలకు అందించిన –జిల్లా కలెక్టర్ శశాంక



**కురవి, ఆగస్టు16, ప్రభాతవార్త** ఆర్థికంగా పురోగతి చెందిన వారు విద్యను బలోపేతం చేసేందుకు పాఠశాలలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. బుధవారం మండలంలోని మొద్దులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు ప్రమీల, చంద్రయ్యలు అందించిన 32సైకిళ్లను అర్హులైన విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉన్న ఊరు కన్నతల్లిలాంటిదని ఆయా గ్రామాలలో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నందున దాతృత్వాన్ని చాటుకునేందుకు చక్కని అవకాశం వచ్చిందన్నారు. పాఠశాల కాంపౌండ్‌వాల్‌ను మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం క్రింద వారంలోగా చేపడుతామని అందుకు నిధులు వెచ్చిస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషిచేయాలన్నారు. నిరుపేద విద్యార్థినులకు నాణ్యమైన విద్య అభ్యసించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం దాత వేమిశెట్టి ప్రమీలచంద్రయ్యలతోపాటు వారికి విద్య నేర్పిన గురువు రామారావులను కలెక్టర్ శాలువాకప్పి సన్మానించారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల నాణ్యమైన విద్యకు ఉపాధ్యాయులే ముఖ్య భూమిక పోషించాలన్నారు. పోటీతత్వమే వారిలో ఉత్తేజాన్ని ఇస్తుందని విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్డివో అలివేలు మాట్లాడుతూ.. ఆడపిల్లల విద్య కొనసాగేందుకు సైకిళ్లు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఒకప్పుడు ఆడపిల్లలు చదువుకునేందుకు ఎన్నో ఆటంకాలు ఏర్పడేవని వాటన్నింటిని అధిగమిస్తూ ప్రభుత్వం దాతల ప్రోత్సాహం అందిపుచ్చుకొని సమాజంలో దూసుకొస్తున్నారని వారికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు, ఎంపిడివో సరస్వతి, తహశీల్దారు రఫీ, ఎంపిటిసి కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, దాతలు ఉప్పల వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాధ్యాయులు అప్పారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు నా జన్మ హక్కు



**మహబూబాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త** ఓటు హక్కు నా జన్మ హక్కు అని 18సంవత్సరాలు నిండిన యువత ఎలుగెత్తి చాటాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. బుధవారం ఐడిఓసిలో జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి సమావేశంలో మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన యువత ఓటుహక్కు నమోదు చేసుకునేలా స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు 17సంవత్సరంలో నుండి 25సంవత్సరాలు కలిగిన యువతతో పట్టణంలోని డిగ్రీ కళాశాల నుండి బస్టాండ్, నర్సంపేట జంక్షన్, ఇల్లందురోడ్, మున్సిపాలిటి నుండి తిరిగి డిగ్రీ కళాశాల వరకు 5కే రన్ చేపడుతామని తెలిపారు. ప్రతి జంక్షన్ వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని 108వాహనం ర్యాలీలో ఉంటుందన్నారు. 5కే రన్ ర్యాలీలో పోస్టర్లు, ప్లకార్డులతో, నినాదాలతో పట్టణం మారుమోగేలా ఓటుహక్కుపై అవగాహన కొరకు విస్తృత ప్రచారం చేపడుతామన్నారు. ర్యాలీలోపాల్గొనే వారికి టీషర్ట్స్ అందజేయడం జరుగుతుందని యువత అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో రమాదేవి, డిఎస్పి సత్యనారాయణ, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య తదితర జిల్లాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై వీడియో కాన్ఫరెన్స్..



**ప్రభాతవార్త, ఆగస్టు 16, జనగామ:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి హైదరాబాద్ కార్యలయం నుంచి బుధవారం అన్ని జిల్లా కలెక్టర్లతో ఓటరునమోదుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈమేరకు జిల్లాలోని ఓటర్ల సంఖ్యతోపాటు నూతన ఓటర్ల నమోదు, జిల్లా ఎన్నికల అధికారులు సంబంధిత సిబ్బంది వంటి అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి(కలెక్టర్) సీహెచ్ శివలింగయ్యను అడిగితెలుసుకున్నారు. అలాగే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఉప ఎన్నికల అధికారి సుహాసిని, స్విప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

# పదిరోజులుగా భగీరథ నీరు రాక ఇబ్బందులు..

## సమస్య పరిష్కరం దిశగా ఎస్పై కంకల సతీష్..

**ప్రభాతవార్త, ఆగస్టు 16, బచ్చన్నపేట;** పదిరోజులుగా మండలంలోని పలుగ్రామాల్లో భగీరథ నీరు రాకపోవడంతో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారం కొరకు బుధవారం ఎస్సై కంకల సతీష్ దగ్గరుండి భగీరథ పనులను చేపించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..పదిరోజుల క్రితం వీఎస్ఆర్‌నగర్ శివారులో భగీరథ పైపులైన్ పగిలిపోవడంతో మండలంలోని అలీంపూర్, బచ్చన్నపేట, పోచన్నపేట, కాశీనగర్, చిన్నరామ్‌చర్ల, నారాయణాపూరం, నక్కవానిగుడెంతో పాటు పలు గ్రామాల్లో నీరు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో ఎస్సై తన సిబ్బందితో పాటు మండల అధికారులతో కలిసి కరాబైన పైపులైన్‌లను మరమత్తులు చేపించారు. దీంతో మండల ప్రజలు ఎస్సైని అభినందించారు.






# ఎమ్మెల్యే సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద దుమ్ముగూడెం మండలం గుర్రాలబయలు, పౌలూరిపేట గ్రామాల నుండి సుమారు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. పాయం తిరుపతిరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు సోడి చంటి, మాజీ సర్పంచ్‌లు కణితి సమ్మయ్య, కంగాల



వెంకటేశ్వర్లులతో పాటు ఆ గ్రామాలలో చేరిన ముఖ్యనాయకులు కల్లూరి మంగరాజు, సోంది చిట్టిబాబు, పాయం బాబురావు, మడివి రాజు, కల్లూరి బాబురావు, కల్లూరి వీర్రాజు, కల్లూరి రాంమూర్తి, కల్లూరి ప్రసాద్, సోయం కృష్ణ, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడికి పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తిని నాలుగు మండలాలైన భద్రాచలం, చర్ల, వెంకటాపురం, వాజేడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుధవారం సీతారాంపురం గ్రామంలో ఆయనను పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం ద్విచక్రవాహనంపై కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని సీతారాంపురం గ్రామంలో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అన్నెం సత్యనారాయణమూర్తిని వారు పరామర్శించారు. త్వరగా కోలుకుని పార్టీకి, ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, అరికెల్ల తిరుపతిరావు, సోయం రాజారావు, గంపా రాంబాబు, పెనుమల్ల కృష్ణారెడ్డిలతో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ప్రజాసేవ: కణితి కృష్ణ

సారపాక, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీలో గల రాజీవ్ నగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాచి పద్మ కుమారుడు డేవిడ్ సన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న పినపాక నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కణితి కృష్ణ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కణితి కృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ లక్ష్యమే ప్రజాసేవ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటితో పాటు, ప్రతి పేదవానికి వైద్యం ఉపాధి, అదేవిధంగా చర్యలు తీసుకుంటామని, చేతనైతే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పకుండా, చెప్పిన హామీలను నెరవేర్చాలని, ప్రజలంతా బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క మోసాలకు తమ యొక్క ఓటుతోనే బీఆర్ఎస్ పార్టీపై వేటు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్కే కాజామీయా, కామేశ్వరి చౌదరి, కాటన్ వెంకట్రామిరెడ్డి, గుంటక శేషారెడ్డి, హనుమంతరావు, ఫంగి పార్వతి, సరోజినీ, నాగమణి, బులోడు వినోద్ గోపాల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎస్ఐ గా ప్రశంసా పత్రం అందుకున్న నాగబిక్షం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



పోలీసు వృత్తిలో ఉత్తమ సేవలు అందించినందుకు బూర్గంపహాడ్ అదనపు ఎస్ఐ నాగ బిక్షంకు రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ డాక్టర్ వినీత్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగింది అని అన్నారు.

## రాష్ట్ర రైతన్నలకు దేశం గర్వించదగేలా రుణమాఫీలు

**-సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రాష్ట్రంలో రాష్ట్ర రైతన్నలకు దేశం గర్వించదగ్గేలా రుణమాఫీలు, పలు పథకాలు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ముందుగా మేం రుణపడి ఉంటాం అని సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బూర్గంపహాడ్ సంఘం నందు గతంలో 429 మంది సభ్యులు రూ.1,23,96,702 రుణమఫీ లబ్ధిపొందారన్నారు. ప్రస్తుతం 356 మంది సభ్యులు రూ.1,43,45,175 రుణమాఫీకి అర్హులు అయ్యారని, ప్రస్తుతం రుణమాఫీ అర్హులు అయిన పేర్ల జాబితా సంఘ కార్యాలయంలో నోటీస్ బోర్డ్‌నందు కలదని తెలియజేశారు. కార్యాలయంకి వచ్చే ముందు రైతులు వారి యొక్క పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తెచ్చుకొగలరని, మాఫీ అయిన వారికి మరల వెంటనే కొత్త ఋణాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నామని, రైతుని రాజుగా చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులందరం రుణపడి ఉంటామని, తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఎక్కడ రైతన్నలకు ఇలాంటి అవకాశాలు లేకపోయాయి అని, ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల కళావేదికకు రూ.40వేల ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 పదవ తరగతి చదివిన బ్యాచ్ వారు పాఠశాలలోని కళావేదిక నిర్మాణం కొరకు రూ.40వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకి ఆర్థిక సహాయయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు వీరిని ప్రత్యేకంగా అభినందించారు.సహాయం చేసిన వారిలో కాట్రేడ్డి శంకర్‌రెడ్డి కెనడా, బాదం రామలింగారెడ్డి, వీరంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మారం సుబ్బారెడ్డి, నరేంద్ర చారి, బాదం వెంకటేశ్వరరెడ్డి, మదమంచి శివకుమారి, సీతారత్నం, సరస్వతి, దౌపాటి వెంకటేశ్వర్లు, వెంకయ్య అలా సహకారంతో ఈ స్టేజిని ఏర్పాటు చేయడం జరిగింది.



## చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో తేజేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఎస్సై ఫలితాలు ఉద్యోగ అర్హత పొందిన మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన మేడగం తేజేశ్వర్ రెడ్డి కి అదే గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బంజరు గ్రామాల్లోని మొట్టమొదటి వ్యక్తిగా ఎస్సై ఉద్యోగం పొందిన తేజస్వి రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. అనంతరం ఎస్సై రాజ్‌కుమార్ తేజాని సాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, బంజర పంచాయితీ సెక్రటరీ భవాని, ట్రస్ట్ సభ్యులు తేజ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి

**ముసలి సతీష్**

చర్ల, ప్రభాతవార్త :

ప్రగతీశీల యువజన సంఘం పిఎల్‌వై రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్ ని సర్వే చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం నిర్వహించడం జరిగిందని ఈ సర్వేలో అనేక సమస్యలతో హాస్పిటల్ ఉందని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ అన్నారు. పేరుకే చర్ల ప్రభుత్వం హాస్పిటల్ ఉందని మౌళిక సౌఖర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తి విఫలం అయిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు హడావిడిగా ప్రభుత్వం జీవో ఇచ్చి చేతుల దులుపుకుందని, సరైన వసతులు లేవని ఎంబిబియస్ డాక్టర్స్ ఉండాల్సిన హాస్పిటల్‌లో డెంటల్ డాక్టర్స్ ఉన్నారని వాళ్ళ కూడా కూడా కాంట్రాక్ట్ పద్ధతిలో విధుల నిర్వహిస్తున్నారని తెలిపారు. అన్ని రకాల రక్త పరీక్షలు అక్కడే చేయాల్సి ఉండగా వారానికి ఒక్కసారి రక్త నమూనాలు వస్తున్నాయని రోగులకి కూర్చోడానికి కనీస సరిపడా కుర్చీలు లేవన్నారు. ఎఎన్ ఎం నర్సింగ్ పోస్టులు కాలీగా ఉన్నాయని బెడ్స్ సరిగాలేవన్నారు. వైద్య విధాన పరిషత్‌లో విలీనం అయినా కూడా ఇంకా డిఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో వైద్యశాల నడుస్తుందన్నారు. అని రకాల సౌకర్యాలు కల్పించాలని లేని యెడల వైద్యశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.



# నూతన ఓటు నమోదు కొరకు పూర్తి స్థాయి కార్యచరణ రూపొందించుకోవాలి




## ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

ప్రభాతవార్త- హన్మకొండ:
రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు కొరకు పూర్తి స్థాయిలో కార్యచరణ రూపొందించుకొని పకడ్బందీగా అమలు చేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులు, ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంవత్సరం అయినందుకు ఎన్నికల నిర్వాహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువత, యువకులు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగుల ఓట్ల నమోదు కొరకు కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఓటు నమోదు ఓటు హక్కు వినియోగంపై మానవ్ పాఠశాలలు, ఎలక్ట్రో లిటరసీ క్లబ్స్, శిబిరాల నిర్వాహణ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2023 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, జీఎం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




### జాలిముడి కాల్వకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

*ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 16*
మండలంలోని రాపల్లి సమీపంలో తెగిన జాలిముడి పంట కాలువను తక్షణమే మరమ్మతుల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెగిన కాలువను సిపిఐ బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ జాలిముడి పంట కాలువ తెగడంతో నీరుఅంతా వృథాగా పోతుందని, రైతుల పంట భూములు కోతకు గురవుతున్నాయన్నారు. బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట, గ్రామాలకు చెందిన పొలాలకు నీరు అందక రైతులు నష్ట పోతున్నారన్నారు. పంటల పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలువ తెగి ఐదు రోజులు అవుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కాలువ వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి కాలువ నీరు చివరి ఎకరాలనికి సైతంపారే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, సిపిఐ మండల నాయకులు ఏనుగు రవికుమార్, కొండపనేని రాధకృష్ణ, ఏనుగు వేణు, రైతులు సాదినేని సీతారామకృష్ణ, మండదపు సత్యంబాబు, పెనుగొండ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వంద కోట్లతో మార్కెట్ అభివృద్ధి

## నూతన హంగులతో మార్కెట్‌ను తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
వరంగల్ నగరంలోని పండ్ల, కూరగాయల మార్కెట్ ప్రాంతీయ, జిల్లా మార్కెటింగ్ అధికారుల నూతన భవన సముదాయ నిర్మాణం కోసం లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో నాలుగుకోట్ల 18 లక్షలతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి ఎనమాముల మార్కెట్ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆధీనంలో నాలుగు కోట్ల 18 లక్షల వ్యయంతో అధికారులు రీజినల్ ఆఫీస్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. 50 కోట్ల మున్సిపల్ నిధులతో జరిగింది. రీజనల్ ఆఫీస్‌కు సంబంధించినటువంటి అన్ని ఆఫీసుల్లో ఈ కార్యక్రమంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫ్రూట్ మార్కెట్ 28 కోట్లతో నిర్మాణం జరుగుతుందని నూతనంగా మరో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రెండింటి మధ్యలో నాన్‌వెజ్ మార్కెట్, వెజ్ మార్కెట్ సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే చుట్టు కాంపౌండ్ ఏర్పాటు చేసి బయట ఎవరు అమ్మకాలు జరపకుండా మార్కెట్‌లోనే వ్యాపారం జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వరంగల్ మార్కెట్ అబ్బురపడే విధంగా తీర్చిదిద్దుతామని ప్రస్తుత నిర్మాణంలో ఉన్న పండ్ల మార్కెట్ 28 కోట్లు, నేడు శంకుస్థాపన చేసిన రీజనల్ ఆఫీసు నాలుగు కోట్ల 68 లక్షలు, అదనంగా పండ్ల మార్కెట్‌కు మరో 27కోట్లు మొత్తంగా 100 కోట్లతో ఈ మార్కెట్ను అభివృద్ధి చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి, కుమారస్వామి, అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ్, మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ మాజీ చైర్మన్లు, నియోజకవర్గ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ కూరగాయాలు పండ్ల మార్కెట్ చైర్మన్లు కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వ్యాపారస్తులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.





### గ్రామాభివృద్ధి పనులను పరిశీలించిన డీపీవో

దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త
మండలంలోని గిర్నిబావి, శివాజీనగర్, తొగర్రాయి గ్రామాల్లో గ్రామాభివృద్ధి పనులను డీపీవో కల్పన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డులు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలను ఆమె తనిఖీ చేసి వాటి పురోగతిని తెలుసుకున్నారు. పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి గ్రామస్థాయి సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శ్రీధర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

### పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన సెక్టర్ ఆఫీసర్

ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :
రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలం సెక్టర్ 5 లోని పోలింగ్ స్టేషన్‌లను సెక్టర్ ఆఫీసర్ అజిత్ బుధవారం పరిశీలించారు. వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్, రామంజపురం, పాలంపేట, గుంటూరుపల్లె, నారాయణగిరి పల్లె, వెల్తుర్లపల్లె తదితర గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లతో పాటు ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని పోలింగ్ స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. కాగా వెంకటాపూర్ మండలంలో 25 పోలింగ్ స్టేషన్‌లుండగా, మొత్తం 18,597 ఓటర్లు ఉన్నట్లు తెలిసింది. వెంకటాపూర్ లో పోలింగ్ స్టేషన్‌ల పరిశీలన సందర్భంగా బిల్ కలెక్టర్ రమణ, హెడ్ కానిస్టేబుల్ పి. నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# గద్దె తొలగించి అంబేద్కర్ ఫోటోకు అవమానం

## నిందితులపై పిర్యాదు చేసిన ప్రజా సంఘాలు





వరంగల్ అగస్టు 16 ప్రభాతవార్త:
భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను కూల్చి డా.అంబేద్కర్ ఫోటోను అగౌర పరచిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేసాయి. బుధవారం ఖిలావరంగల్ మండలం నక్కలపల్లి గ్రామ శివారులో ఏర్పాట్లు చేసిన ప్రాతికేయుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారతదేశ ప్రజలు సిగ్గుపడి తలదించు కునేలా వ్యవహరించిన దోషులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికంగా కొంత మంది ప్రభుత్వ భూమిలో ఉదయం పూట జాతీయ జెండా ఎగుర వేయడంతో సాయంకాలం భూకబ్జాదారులు బండ బూతులు తిడుతూ జాతీయ జెండాను పీకేసి, గద్దెను కాళ్ళతో తన్ని కూలగొట్టి, అంబేద్కర్ ఫోటోను పిచ్చిచెట్లలో పడేసారని ఆరోపించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నక్కలపల్లి గ్రామంలో జాతీయ జెండాను, అంబేద్కర్ ఫోటోను అవమాన పరిచినట్లు నిజనిర్ధారణ జరిగిందని అన్నారు. ఒక వేల జెండా ఎగురవేసిన వారు తప్పు చేసి ఉంటే గ్రామంలో కూర్చుని మాట్లాడు కోవాలని కాని జాతీయ జెండాకు విలువ ఇవ్వకుండా ధ్వంశం చేసి అవమానం చేయడం హేయమైన చర్య అన్నారు. మహిళలను సైతం చూడకుండా బూతులు తిట్టిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

### ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం



ఐనవోలు,ఆగస్టు16,ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.అనంతరం ఉత్తమ ఎంపీపీగా మార్నేని మధుమతి రవీందర్‌రావు,ఉత్తమ సర్పంచ్‌గా కత్తి దేవేందర్‌గౌడ్ అవార్డు అందుకున్న సందర్భంగా వారికి బిఆర్ఎస్ మండల నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మునిగాల సమ్మయ్య పాల్గొన్నారు.

# ముస్లీం హక్కుల పోరాట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా మహబూబ్ పాషా

నడికూడ,ప్రభాతవార్త:
తెలంగాణ ముస్లీం హక్కుల పోరాల సమితి విద్యార్థి విభాగంలో రాష్ట్ర అధ్యక్షునిగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మహ్మద్ మహబూబ్ పాషాను నియమించినట్లు తెలంగాణ ముస్లీం హక్కుల పోరాటాల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ ఫియాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.మహబూబ్ పాషా కాకతీయ యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రంలో పిహెచ్‌డి చేస్తూ ముస్లీం సమస్యలపై,ముస్లీం హక్కులపై పోరాటం చేస్తున్నందున అతని సేవలను గుర్తించి ఇందులో రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు.




# ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే నిరవధిక సమ్మె

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*
న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రెండో ఏఎన్ఎంలు నిర్వహించిన దశలవారీ ఆందోళనలు, పోరాటాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే రెండో ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె పోరాటానికి పూనుకోవాల్సి వచ్చిందని, ఏది రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ స్పష్టం చేశారు. క్రమబద్ధీకరణ, ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ ప్రకటన మార్పు, ఉద్యోగ భద్రత డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎంలు బుధవారం నుంచి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. గత 16 సంవత్సరాలుగా ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా బారిన పడి మృత్యువాత పడ్డారన్నారు. ఇలాంటి రెండో ఏఎన్ఎంలు తమను క్రమబద్ధీకరించాలని బీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బల్లా సాయికుమార్, మల్లికార్జున్, ఎండీ యూసుఫ్, ఎండీ సజ్జు బేగం, బానోత్ ప్రియాంక, కౌసల్య, అరుణ, రాములమ్మ, పార్వతి, పుష్ప, బాలనాగమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటనియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా సర్థార్ నియామకం

**-ఎమ్మెల్యే పోదెంను సత్కరించిన సర్థార్**

*ములకలపల్లి, ఆగస్టు 16(ప్రభాతవార్త :*




అశ్వారావుపేట నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ములకలపల్లికి చెందిన సయ్యద్ సర్థార్ను ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ఖాన్ నియమించారు. ఈ మేరకు బుధవారం భద్రాచలంలో పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించి తనకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ప్రచార కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు సోహెల్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ఖాన్, అశ్వారావుపేట సీనియర్ నాయకులు జారె ఆదినారాయణ, జడ్పీటీసీ సున్నం నాగమణి, పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి పార్టీ అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, భద్రాచలం పట్టణ అధ్యక్షులు సరెళ్ల నరేష్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ బాలాజీ, సత్తుపల్లి నియోజకవర్గ ఎన్ఎస్యూఐ అధ్యక్షులు సందీప్గౌడ్ పాల్గొన్నారు.

## చింతిర్యాల కాలనీలో కొనసాగుతున్న వైద్యశిబిరం

*అశ్వాపురం,ఆగస్టు16,(ప్రభాతవార్త.*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ శిరీష ఆదేశాలమేరకు మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన పర్యవేక్షణలో చింతిర్యాలకాలనీలో బుధవారం ఎనిమిదవరోజు వైద్యశిబిరం కొనసాగింది.గ్రామంలో ఎంఎల్హెచ్పీలు, సూపర్వైజర్స్,ఏఎన్ఎంలు,ఆశాలను నాలుగు టీమ్లుగా విభజించి ఇంటింటా రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహిస్తూ,జ్వరం సోకినవారి రక్త నమూనాలను సేకరించి వైద్యశాలకు పంపించి వెంటనే రిపోర్ట్లను అందజేశారు.గ్రామంలో యాంటీ లార్వాను,నీరు నిల్వవున్న ప్రదేశాలలో టెమోఫాస్ వేయించారు.ఇండ్లలో దోమలమందు పిచికారి చేయించారు.పరిసర ప్రాంతాలలోని తాగిన కొబ్బరిబోండాలు,ఖాళీ సీసాలు,డ్రమ్ములు,టైర్లు లేకుండా తీసివేశారు,ఫ్రిజ్ వెనుక బాగాల్లో వుండే నీటిని ఖాళీ చేయించారు.గ్రామంలో రాత్రివేళలోను వైద్యశిబిరం కొనసాగుతోంది.మిట్టగూడెం,సీతారామపురం గ్రామాలలో వైద్యశిబిరం ఏర్పాటుచేశారు.శిబిరంలో సర్పంచ్ పాయం భద్రయ్య,సీహెచ్ఓ కాంతమ్మ,సూపర్వైజర్ రూస్నీలక్ష్మి,రాజమ్మ,శకుంతల,హెల్త్ అసిస్టెంట్ రాజేష్,కిరణ్కుమార్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్లో వైద్యశిబిరాలు నిర్వహించి వ్యాధులను అరికట్టాలి

*అశ్వాపురం,ఆగస్టు16,(ప్రభాతవార్త.*



డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ సీజనల్వ్యాధులు విజృంభిస్తున్నందున మండలంలోని మారుమూల గ్రామాలలో వైద్యశిబిరాలు నిర్వహించి వ్యాధులను అరికట్టాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్రెడ్డి,మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు.పల్లెల్లో జ్వరాలతో బాధపడుతున్న వారి రక్తనమూనాలను సేకరించి,తగిన వైద్యం అందించాలని,సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోళ్ళ వెంకటేశ్వర్లు,కీర్తి,కృష్ణ,సమ్మయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ బినామీ వ్యవస్థపై సిబిసిఐడితో విచారణ జరపాలి

**-పాయం సత్యనారాయణ**

*చర్ల, ప్రభాతవార్త :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతాలైన భద్రాచలం, వాజేడు, బూర్గం పహాడ్, ఏటూరు నాగారం వరకు కొనసాగుతున్న బినామీ ఇసుక క్వారీలపై సిబిసిఐడితో విచారణ జరిపించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతం పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ఏజెన్సీ లో నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభించిన ఇసుక క్వారీలను రద్దు చేయాలని అన్నారు. బినామీ కాంట్రాక్టర్లు ప్రవేశించి స్థానిక రాజకీయ పార్టీలను లోబర్చుకొని అమాయక ఆదివాసీలను గ్రామాలలో గ్రూపులుగా విభజించి వారికి అనుకూలంగా ఉన్న ఆదివాసీలకు డబ్బులు ఎరచూపి కాంట్రాక్టర్లు తమకు అనుకూలంగా ఆదివాసులను మలచుకొంటున్నారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను మేనేజ్ చేసి పెసా గ్రామసభలు తూతూ మంత్రంగా తీర్మానాలు చేయిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలను ఉల్లంఘించిన ప్రతి అధికారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. గోదావరి గర్భం నుండి తోడిన ఇసుకను మార్కెట్ రేటుకు అమ్మి గ్రామ సభ్యుల అకౌంట్లో నగదు జమ చేయాలని, ఇసుక బినామీ వ్యవస్థను పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వచ్చేనెలలో కొత్తగూడానికి ప్రధాని మోడీ రాక...

**- విలేఖరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ**

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*



తాము పదవిలో ఉన్నా లేకున్నా అభివృద్ధే తమ లక్ష్యమని, వచ్చే నెలలో ప్రధాని నరేంద్రమోడీ కొత్తగూడెం రానున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతోందని, ఎమ్మెల్యే వనమాతో పాటు ఆయన కొడుకు రాఘవకు ప్రతీ పనిలో కమీషన్లు ముడుతున్నాయని ఆరోపించారు. దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, కాంట్రాక్టర్ల వద్ద పెద్ద ఎత్తున కమీషన్లు దండుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కిన్నెరసాని సమీపంలో రూ.11 కోట్లతో నిర్మించిన చెక్డ్యాం నాసిరకంగా నిర్మించడం వల్లనే వరదలకు కొట్టుకుపోయిందని, ఇందులో అందరి హస్తం ఉందని, అందుకూ దోషులేనని, ఈ విషయంపై కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో కేంద్ర మంత్రి కిషన్రెడ్డి పర్యటించనున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి తాను పోటీ చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

**- ఐదుగురి అరెస్టు**

*సుజాతనగర్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*
మండలంలోని కోమటిపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ఫోర్స్ పోలీసులు దాడి చేయగా ఐదుగురు పట్టుబడినట్లు సుజాతనగర్ ఎస్సై సోమేశ్వర్ తెలిపారు. పట్టుకున్న వారి నుంచి రూ.15 వేలు నగదుతో పాటు నాలుగు సెల్ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. సర్వారం గ్రామానికి చెందిన ప్రేంకుమార్, లక్ష్మీదేవిపల్లికి చెందిన నగేష్, శోభన్, కోమటిపల్లికి చెందిన ప్రేంకుమార్, కొత్తగూడెంకు చెందిన శ్రీనివాస్లను అరెస్టు చేసి స్టేషన్కు తరలించినట్లు తెలిపారు.

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

*పాల్వంచ క్రైం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*
పాల్వంచ మండలంలోని నాగారం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పాల్వంచ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు రూరల్ ఎస్సై కార్తీక్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం ఇవ్వాలి

**- మూడు సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో మూడు సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాల వరకు సర్వీస్ ఉండి ఒక ఏడాది మస్టర్‌ను ప్రాతిపదికన తీసుకొని డిస్మిస్ అయిన కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించక ముందు ఉద్యమ నేతగా కేసీఆర్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆంధ్రా పాలకులు నిర్దాక్షిణ్యంగా తొలగించిన ప్రతీ సింగరేణి డిస్మిస్ కార్మికుడిని గుండెలో పెట్టుకొని చూసుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ప్రతీ ఒక్కరికీ అవకాశం ఇచ్చి మరోమారు సింగరేణి కార్మికులుగా ఉద్యోగ భృతిని కల్పిస్తానని చేసిన వాగ్దానాన్ని ఇకనైనా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 2000 సంవత్సరం నుంచి డిస్మిస్ కార్మికులు ఇప్పటి వరకు వివిధ రూపాల్లో తమ బాధను, ఆవేదనను సింగరేని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నా కంటితుడుపు చర్యగా వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప వారికి న్యాయం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలగించిన కార్మికులు వంద మంది లోపు ఉన్నారని, వారికి కూడా ఒక అవకాశం కల్పిస్తే ఆ కుటుంబాలకు భరోసా ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్మిస్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు శనిగరపు నిరంజన్ కుమార్, గంధం మల్లికార్జున్‌రావు, కన్నెబోయిన మురళి, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.





## మైలారం యువకుడిని అభినందించిన జలగం

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త: పంద్రాగస్టు సందర్భంగా వినూత్న రీతిలో ఆలోచించి తన దేశభక్తిని చాటుకున్న యువకుడిని జలగం వెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు. కిన్నెరసాని వాగులో తెప్పర్లపై నిలబడి జాతీయ జెండాను ఎగురవేసిన యువకుడి వీడియో జలగం వెంకటరావు మదిని ఆకర్షించాడు. వెంటనే సదరు యువకుడు కుంజా రాజ్‌కుమార్‌కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. అనంతరం తన తండ్రి కుంజా సూర్యనారాయణతో మాట్లాడారు. గ్రామ రైతుల సమస్యలపై చర్చించారు. అధైర్యపడొద్దని, మీకు అండగా ఉంటూ త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సాహసోపేతమైన విన్యాసాలు చేసేటప్పుడు సేఫ్టీ జాకెట్ ధరించాలని యువకుడికి జాగ్రత్తలు చెప్పారు. భవిష్యత్తులో మంచిగా చదువులో రాణించి మన రాష్ట్రానికి, జిల్లాకు పేరుప్రఖ్యాతలు తేవాలని జలగం కోరారు.



## ఎస్సైని కలిసిన దళిత ఐక్యవేదిక నాయకులు



సుజాతనగర్, ఆగస్టు 16 - ప్రభాతవార్త: ఇటీవల సుజాతనగర్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సోమేశ్వర్‌ను బుధవారం నాడు సుజాతనగర్ మండల దళిత ఐక్యవేదిక నాయకులు శాలువ కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. మండల పరిధిలో ఉన్న దళిత గ్రామాల స్థితిగతులను ఎస్సైకి వివరించారు. ఎస్సై స్పందిస్తూ ఫ్రెండ్లీ పోలీస్ విధానాలకు అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మరిపిటి మాధవరావు, గార్ల రవి, మురిపిటి నగేష్, గుండేటి రాములు, రాములు, వేల్పుల భాస్కర్, సిద్దెల నాగరాజు, తగరం రమేష్, నరుకుట్ల పరమేష్, కుక్కముడి రమేష్, తగరం రవీందర్, మిర్యాల హుస్సేన్, ఈట కృష్ణ, బుసిపోగుల రాములు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తేలూరి శ్రీను, కాంపాటి వెంకటేశ్వర్లు, మంద కిషోర్, మిర్యాల రమేష్, ఈట మోహన్‌రావు, మిర్యాల రాములు, ఈట రాంబాబు, కత్తి నరేష్, కత్తి వెంకట్, ఈట ప్రసాద్, ఈట నరసింహారావు, తోకల వెంకటేశ్వర్లు, వేల్పుల రాజు, తేలూరి ఉదయ్, గుర్రం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యంజేఎఫ్ జాతీయ మహాసభను జయప్రదం చేయండి



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త: ఈ నెల 19వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ చెంగాపొంగు సైదులు కోరారు. బుధవారం కొత్తగూడెంలో జరిగిన ఎంజేఎఫ్ సమావేశంలో వారు మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే ఎంజేఎఫ్ జాతీయ మహాసభలో మాదిగ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిచనున్నట్లు చెప్పారు. ఈ మహాసభకు అన్ని రాష్ట్రాలకు చెందిన మాదిగ జర్నలిస్టులు హాజరుకావాలని అన్నారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగతో పాటు మరికొంత మంది ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంజేఎఫ్ సభ్యులు మేడి గుణ సురేష్, ఇల్లెందుల దుర్గయ్య, వాసాలసంపత్, కాకాటి బాబు, తాండ్ర రాజ్‌కుమార్, ఉప్పరి రామచంద్ర పాల్గొన్నారు.

## బీసీబంధు కాస్త బీఆర్ఎస్ బంధుగా మార్చారు : టీపీసీసీ సభ్యురాలు పూజ

చండ్రుగొండ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



బీసీబందు కాస్త బీఆర్ఎస్ బందుగా మార్చిన ఘనత స్థానిక ఎమ్మెల్యేకే దక్కిందని టీపీసీసీ సభ్యురాలు వగ్గెల పూజ అన్నారు. చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో బీసీ బందులో జరిగిన అవకతవకలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వగ్గెల పూజ మాట్లాడుతూ... భారస ప్రభుత్వ హయాంలో పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భారస పార్టీ నాయకులకే బీసీ బందు, దళితబందు పథకాలు అందుతున్నాయని ఆమె ఆరోపించారు. ముడుపులు తీసుకొని భారాస పార్టీకి చెందిన వారికే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆమె అన్నారు. సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా చూడాలన్నారు. కమీషన్లు తీసుకొని సంక్షేమ పథకాలు ఇచ్చే విధానాన్ని ఎండగట్టాలంటే ప్రజలు భారాసకు తగినగుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగనబోయిన కోటేశ్వరరావు, కేశబోయిన నరసింహారావు, రాచకొండ నాగేశ్వరరావు, పిన్నిబోయిన సతీస్, రహీం, కిషన్, బొర్రా సురేష్, ప్రసాద్, అన్వర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు. రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో వాహనాలు నిలిచిపోయాయి.

## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



ఇల్లెందు రూరల్, ఆగస్టు 16 - ప్రభాతవార్త: ఇల్లెందు మండలంలోని సీఎస్‌పీ బస్తీ గ్రామ పంచాయతీలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవి గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంతో ప్రజల ముందుకు వెళ్తున్నారు. గ్రామ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం 2023లో అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి వంట గ్యాస్ 500, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ ప్రతీ కుటుంబానికి నిరుద్యోగ భృతిని చదువుకున్న వ్యక్తులకు వెంటనే అందిస్తామని, ప్రతీ పేదవాడికి భూమి పట్టాలు పోడు భూముల పట్టాలు అందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కాంగ్రెస్ ప్రరుభుత్వం ఉన్నటువంటి పథకాలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి నిత్యావసరాలు వస్తువులు ప్రజలకు తక్కవ ధరలోని అందిస్తామని రైతు కుటుంబాలకు రుణమాఫీను పంటలపై అధిక ధరలను గిట్టుబాటు ధరలుగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేపాకుల వెంకటేశ్వర్లు, నాగరాజు, షేక్ బేగం, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో వైద్య శిబిరం



**- పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసిన డాక్టర్ తనూజ**

చండ్రుగొండ, ఆగస్టు 16 - ప్రభాతవార్త: మండలంలోని బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో చండ్రుగొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ తనూజ పాల్గొని వైద్య పరీక్షలు చేసి వ్యాధినిరోధక టీకాలు అందించారు. ఇంటింటికి తిరిగి ఆరోగ్య విషాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలు, గర్భిణీలను వైద్య పరీక్షలు చేశారు. జ్వరం వచ్చిన వారికి రకనతనమూనాలు తీసి ఆర్‌డీటీలు కూడా చేశారు. అందరికీ నెగిటీవ్‌లు వచ్చాయి. అందరికీ ట్రీట్‌మెంట్ చేసి మందులు ఇచ్చారు. జలుబు, దగ్గు, ఉన్నవారికి చిన్న చిన్న రుగ్మతలకు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం పుల్లమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు రాజేశ్వరి, నాగమణి, వలంటీర్ వెంకటరావులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు 436 ధరఖాస్తులు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 16 - ప్రభాతవార్త: జిల్లా అబ్కారీ కార్యాలయంలో నూతన మద్యం దుకాణాలకు బుధవారం నాడు 436 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. మదనయం షాప్ లైసెన్సు కోసం అర్హత ఉన్న వారందరూ ధరఖాస్తు చేసుకోవచ్చని, ఈ విషయంలో ఎలాంటి సిండికేట్‌లకు తావు లేదని, ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులనెవరైనా ఇబ్బంది పెడితే ఉపేక్షించబోమని అన్నారు. ఈ నెల 4 నుంచి నేటి వరకు 1147 ధరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు.

# గాంధీ సినిమాను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలి

**- విద్యార్థులతో కలిసి గాంధీ సినిమా వీక్షించిన కలెక్టర్ ప్రియాంక ఆల**



కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త: గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థులు ఉచితంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం పాల్వంచ పట్టణంలోని వెంకటేశ్వర సినిమా థియేటర్‌లో ప్రదర్శిస్తున్న గాంధీ సినిమాను ఆమె విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు ఉత్సవాల సందర్భంగా బుధవారం నుంచి ఈనెల 24వ తేదీ వరకు జిల్లాలోని 14 సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. సినిమా థియేటర్లలో ఏర్పాట్లను విద్యా, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని అన్నారు. జిల్లాలోని 14 థియేటర్లలో ప్రతీ రోజు 8 వేలకు పైగా విద్యార్థులు వీక్షణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రతీ రోజూ ఉదయం 10 గంటల నుంచి సినిమా ప్రారంభం అవుతుందని, విద్యార్థులు క్షేమంగా తిరిగి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ నెల 20 తేదీ ప్రభుత్వ సెలవులో మినహాయించి ఈ నెల 24వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి, మధ్యాహ్నం 1.30 గంటల వరకు గాంధీ సినిమా ఉచిత ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సైదులు, పాల్వంచ డీటీ వినయశీల, ఎంఈవో శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## ముగిసిన ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్ బదిలీల ప్రక్రియ

**- 26 మంది ఏఎసైనసలు, 42 మంది హెచ్‌సీలకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 16 - ప్రభాతవార్త: జిల్లాలోని వలు పోలీస్ స్టేషన్లలో పదవీకాలం ముగిసిన 26 మంది ఏఎస్సైలు, 42 మంది హెడ్ కానిస్టేబుళ్లకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఎస్పీ డాక్టర్ వినీత్ బదిలీ ప్రక్రియను చేపట్టినట్లు ఎస్పీ వెల్లడిం చా రు. పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా సేవలం దిస్తూ ఈ బదిలీ ప్రక్రియలో పలు పోలీస్ స్టేషన్లకు స్థాన చలనం పొందిన ఏఎస్సై, హెడ్ కాని స్టేబుల్ ఆఫీసర్ల బాధ్యతగా పనిచేస్తూ పోలీ సు లకు మరింత మంచిపేరు తీసుకురావాలని కోరారు.

## యంగ్ ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త: యంగ్ ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం హైదరాబాద్ ప్రధాన ఎన్నికల అధికారి కారానయలయం నుంచి అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహమద్ స్వీప్ కార్యక్రమాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటుహక్కు కల్పనకు ఫారం 6 ద్వారా నమోదు చేసేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల్లో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్ విధులు కారణంగా ఓటుహక్కు వినియోగించుకోలేక పోతున్నారని, అలాంటి వారిపై ప్రత్యేక ఫోకస్ పెడుతున్నామని అన్నారు. అన్ని కాలేజీల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహణపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఎన్నికల సెల్ పర్యవేక్షకులు ప్రసాద్, నవీన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి రూ.3 వేల కోట్లు

**- పాల్వంచలో వంద పడకలతో కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాల**

**- మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రూ.215 కోట్లు తీసుకొచ్చా**

**- అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**




కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నానని, నియోజకవర్గాభివృద్ధి కోసం రూ.3 వేల కోట్లను మంజూరు చేయించానని, ఆ నిధులను వివిధ అభివృద్ధి పనుల కోసం కేటాయింపులు చేసినట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తనపై నమ్మకంతో కొత్తగూడెం ప్రజలపై ప్రత్యేక గౌరవం అభిమానంతో తాను అడిగిన వెంటనే నిధులను కేటాయిస్తూ ప్రోత్సహిస్తున్నారని, మొన్న వారం రోజుల క్రితమే నన్ను లంచ్‌కి స్వయంగా సీఎం తన ఇంటికి ఆహ్వానించారని, ఈ లంచ్ మీటింగ్‌లో కొత్తగూడెం నియోజకవర్గంపై చర్చించడం జరిగిందన్నారు. వెంటనే పాల్వంచలో కూడా కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలను వంద పడకలతో ఏర్పాటు చేసేందుకు మంత్రి హరీష్‌రావుతో సీఎం మాట్లాడి పాల్వంచకు వెళ్లి వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించాలని ఆదేశించారని అన్నారు. సుజాతనగర్, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, డ్రైన్లు కావాలని అడిగానని, వెంటనే రూ.96 కోట్లు మంజూరు చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదేశించారన్నారు. మొర్రేడువాగుకు ఇరువైపులా ఉన్న ఇండ్లు దెబ్బతింటు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రూ.35 కోట్ల నిధులను విడుదల చేశార న్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు నిధులు తీసుకొచ్చానని, కొత్తగూడెంకు రూ.115 కోట్లు, పాల్వంచకు రూ.వంద కోట్లు తీసుకొచ్చానని, నిధులు తీసుకొచ్చి చాలా రోజు లైందని, టెండర్లు పెట్టడం ఆలస్యం అయిందని అన్నారు. సుమారు రెండు మున్సిపాలిటీల్లో 400 పనులు ఉన్నాయని, వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గం అభివృద్ధిలోనిరంతరం శ్రమిస్తున్న వివిధ విభాగాల అధికారులకు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఈఎంఆర్ఐలో ఉద్యోగ నియామకాలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త: ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్సు సెట్‌ను వెంటతీసుకొని ఈ నెల 18వ తేదీన జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ లైఫ్ సైన్స్, డీ ఫార్మసీ, బీ ఫార్మసీ అర్హత కలిగి, ఎత్తు 5.4 అడుగుల ఉండాలని, వయస్సు 30 సంవత్సరాలు ఉండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేయాలని, ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. రామవరంలోని ఎంసీహెచ్ ఆస్పత్రిలో ఇంటర్వ్యూలు జరుగుతాయని, మరింత వివరాల కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం సుదూర ప్రాంతాల నుండి..

**-విద్యార్థులతో కలిసి ఆనందంగా గడిపిన దుమ్ముగూడెం సీఎస్ఐ పూర్వ విద్యార్థులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తాము చిన్ననాడు పాఠాలు నేర్చుకున్న పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవాలనే ఉత్సాహంతో జీవితంలో సుదూర ప్రాంతాలలో స్థిరపడిన దుమ్ముగూడెం గ్రామానికి చెందిన సీఎస్ఐ పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తమ చిన్ననాటి పాఠశాలలో వేడుకల్లో పాల్గొని ఎంతో ఆనందోత్సాహాల నడుమ ఆ రోజంతా గడిపారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అనేక ప్రాంతాలలో స్థిరపడి ఉన్నారు. కాగా .. సీఎస్ఐ పాఠశాల గత కొన్ని సంవత్సరాల క్రితం పూర్తిగా శిథిలావస్థకు చేరి ఆ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు నిలువ నీడ లేక అనేక బాధలు పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆ పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు నూతన పాఠశాల భవన నిర్మాణాన్ని చేపట్టి సుమారు రూ.10లక్షలు నిధులు సేకరించి ఇటీవల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించారు. ఎంతో అభిమానంతో నిర్మించిన నూతన పాఠశాలలో విద్యార్థులతో కలిసి 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనే ఉత్సాహంగా ఎంతో సుదూర ప్రాంతాల నుండి దుమ్ముగూడెం గ్రామానికి వచ్చి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. నిత్యం ఎన్నో పనులతో సతమతమవుతూ జీవితం గడుపుతూ సుదూర ప్రాంతాలలో ఉండి కేవలం తాను చిన్ననాడు చదువుకున్న పాఠశాలలో వేడుకలు నిర్వహించుకోవాలనే కోరికతో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.

**-జానిపాషా దంపతులకు సన్మానం**

సీఎస్ఐ పాఠశాల నూతన భవన నిర్మాణానికి దుమ్ముగూడెం గ్రామంలో ఉండి నిర్మాణ బాధ్యతను తీసుకున్న పూర్వ విద్యార్థి ఎం.డీ. జానిపాషా, గజలక్ష్మి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొర్రపాటి సూర్యప్రకాషరావు (రాము), కందుకూరి గణేష్, శిరసాని దుర్గారావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిచే ప్రశంసాపత్రం అందుకున్న ఎంపీవోకు కలెక్టర్ ప్రశంసలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



77వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో ఎంపీవోగా గోదావరి వరదల సమయంలో ప్రజలకు ఉత్తమ సేవలందించి నందుకు గాను దుమ్ము గూడెం ఇంచార్జ్ ఎంపీడీవో జీ.ముత్యాలరావుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంసాపత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అందించారు. కాగా ముఖ్యమంత్రిచే ప్రశంసాపత్రం అందుకున్న దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముత్యాలరావును అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎంపీవోగా ప్రశంసా పత్రం అందుకున్న ముత్యాలరావును పలువురు తోటి ఉద్యోగస్తులు, దుమ్ముగూడెం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంజూరైన 57 చెక్కులకు గాను మొత్తం రూ.34,88,100 విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్సీ తాతామధుసూదన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహకారం అందిస్తూ వేలాది కోట్ల రూపాయలు చెక్కుల రూపాన సహాయం అందుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఆశీర్వదించి రానున్న రోజుల్లో అండగా నిలబడాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసీసీబీ బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన



అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, మండే వీర హనుమంతురావు, రఘునాథపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ఖమ్మం నగర కార్పొరేటర్ తోట రామారావు, డిసిసిబి డైరెక్టర్ చావా వేణు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.






## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

**-నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించిన ఎమ్మెల్యే**



**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గం సమస్యలపై భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాని మర్యాదపూర్వకంగా బుధవారం కలిసారు. భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గోదావరి నది వరదల వలన భద్రాచల ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గోదావరి వరద నీరు భద్రాచలం పట్టణంలోని ప్రవేశించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నూతన మోటార్లు ఏర్పాటు చేయాలని, అంతర్గత రహదారులకు డ్రైనేజీలకు, మౌలిక వస్తువులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందించాలని కోరారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లు కొరత తీవ్రంగా వేధిస్తుందని, వెంటనే డాక్టర్లను నియమించి నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ఆసుపత్రిలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. చర్ల మండలం బత్తినపల్లి గ్రామంలో మంజూరైన 98 మంది అసైన్మెంట్ పట్టాదారు పాసు పుస్తకాలను వెంటనే లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దుమ్ముగూడెం మండలం ముల్కనాపల్లి గ్రామం గిరిజనులకు వారు సాగులో ఉన్న ప్రభుత్వ భూమికి పట్టాదారు పాస్తుపుస్తకాలు మంజూరు చేయవలసిందిగా కోరారు. భద్రాచలం పట్టణం ఏస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌ని కోరారు. భద్రాచలం గ్రామపంచాయతీ విభజన చట్టం గురించి కూలం కుశంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వీటన్నిటిపై వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, సరెళ్ల వెంకటేష్, రవి, బాబాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 24 వరకు గాంధీ సినిమా ఉచిత ప్రదర్శనలు

**గాంధీ సినిమాను తిలకించిన కలెక్టర్ పోలీస్ కమిషనర్**

**జిల్లాలోని అన్ని థియేటర్లలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకు ప్రదర్శనలు**

**ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాతవార్త ః**

స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహోనీయుల జీవిత చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమాలపై నేటితరం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు గాంధీ సినిమాను ఉచితంగా చూపించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో బాగంగా నేటి నుండి ఈ నెల 24వరకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఉదయం 10గంటల నుండి 1గంట వరకు గాంధీ సినిమాను విద్యార్థులకు ఉచితంగా చూపించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టర్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో క లిసి మండలంలోని ఏషియన్ సాయిరాం, తిరుమల 70ఎంఎం థియేటర్లలో గాంధీ సినిమాను తిలకించారు. ఈ సందర్బంగా కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన రవాణా సౌకర్యం తదితరములను పరిశీలించారు. జిల్లాలోని మొత్తం 17థియేటర్లలో ఉదయం 10గంటల నుండి గాంధీ చేసినట్లు తెలిపారు. ఖమ్మం నగరంలో 6, సత్తుపల్లిలో 2, మధిరలో 2, బోనకల్, ఏన్కూరు, తల్లాడ, వైరా, కల్లూరు, నేలకొండపల్లి, సింగరేణిలలో ఒక్కో థియేటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. మనం ఎన్ని పాఠాలు చదివినా, పరీక్షలు రాసిన స్వాతంత్ర్య ఉద్యమంలో జరిగిన సంఘటనలు, సన్నివేశాలు గాంధీ లాంఇ సినిమా చూడటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలోని విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు గాంధీ సినిమా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖర్‌శర్మ, ఖమ్మం ఆర్డీవో గుంటుపల్లి గణేష్, ఎసీపీలు పీవీ గణేష్, ప్రసన్నకుమార్, విద్యాశాఖ సీఎంవో రాజశేఖర్, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ శైలజ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

**-ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించిన వైద్యశాఖ సిబ్బంది**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మం డలంలోని దుమ్ము గూడెం, పర్ణశాల పీహెచ్ సీల పరిధిలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ సి బ్బంది కు ష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వేను నిర్వహించారు. దుమ్ము గూడెం,పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, డా.రేణుకారెడ్డిల ఆధ్వర్యంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శరీరం మీద స్పర్శలేని రాగి రంగు, లేక లేత గోధుమ రంగు మచ్చలను గుర్తించి నమోదు చేస్తామని, వైద్యాధికారితో వ్యాధి నిర్ధారణ చేయించి ఉచితంగా చికిత్సలు అందిస్తామని సిబ్బంది ప్రజలకు తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక దశలోనే కుష్టువ్యాధిని గుర్తించినట్లు అయితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలను వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ బాలసాని



**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని కొత్త మార్కెట్ నందు గల గ్రౌండ్ స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కొరకు స్థలాన్ని మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, ప్రభుత్వాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అవసరమే, కానీ అభివృద్ధి విద్యకు, విద్యార్థులకు ఆటంకం కాకూడదనేది ఆకాంక్ష అని, మార్కెట్‌లోని పాత చికెన్ షాపులను తీసివేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో నిర్మాణం చేయాలని అధికారులు ఉన్నట్లు తెలుస్తుందని అన్నారు. మార్కెటు నిర్మాణ స్థలం ప్రక్కనే సుమారు 50 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాల నడుస్తుందని, చికెన్ మార్కెట్ అక్కడ నిర్మించడం వలన విద్యార్థులు మాంసం దుకాణాల ద్వారా వచ్చే దుర్వాసన భరించలేక ఎలా చదువుకుంటారనేదే ప్రశ్నగా మారిందని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో మాంసం దుకాణాలు తప్పించి, కూరగాయాలు, పండ్లు ఇతర దుకాణాలను ఏర్పాటు చేసుకునేందకు ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదని, అలా కాదని చికెన్, మటన్, ఫిష్, మార్కెట్ కూడా అక్కడే ఏర్పాటు చేస్తే మరోసారి బంగపాటు తప్పదన్నారు.




# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పినపాక ప్రభుత్వ వైద్యులు దుర్గా భవానీ**

*పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 16 :*

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పినపాక ప్రభుత్వ వైద్యులు దుర్గా భవానీ అన్నారు. ఆమె బుధవారం మండలంలోని మారేడుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో ఎవరికైనా జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నివాస ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న డ్రమ్ములు,



వస్తువులు పూల కుండీల్లో నీటి నిల్వలు ఉండటం వల్ల దోమల వృద్ధి చెందుతాయని తద్వారా డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు భారిన పడే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు ఆర్యవైశ్య సంఘం నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య సంఘం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను వెంటనే బదిలీ చేయడం అన్యాయం

**-మణుగూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :*



ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారుల బదిలీలు చేసే క్రమంలో మణుగూరుకు నూతనంగా వచ్చిన తహసీల్దార్‌ను వెంటనే బదిలీ చేయడం అన్యాయం అని బీజేపీ మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరుకు నూతనంగా వచ్చిన తహసీల్దార్‌ను వెంటనే బదిలీ చేయడంలో అధికార పార్టీ హస్తం ఉందని అన్నారు. ఒక తహసీల్దార్‌ను వెంటనే మార్చడం పట్ల స్థానిక ఎమ్మెల్యే పాత్ర ఉందని, దళితుడనే సాకుతోనే బదిలీ చేయడం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పున:పరిశీలించి వెంటనే మణుగూరుకు బదిలీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ హుస్సేన్, రమేష్, కొండయ్యలు పాల్గొన్నారు.

## మల్లెలమడుగులో రాపిడ్ ఫీవర్ సర్వే

*అశ్వాపురం,ఆగస్టు16,ప్రభాతవార్త.*



మండల పరిధిలోని మల్లెల మడుగులో బుధవారం సర్పంచ్ కోడి కృష్ణవేణి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు మరికొందరి రక్త నమూనాలను సేకరించి మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పంపించి రిపోర్టుల ఆధారంగా మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన సూచనలమేరకు మందులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా రోగులకు సీజనల్ వ్యాధులపట్ల ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారు. ఈ కార ్యక్రమంలో ఆశాలు గుంపెన కౌసల్య, పూర్ణ, పిట్ట లక్ష్మి పాల్గొన్నారు.

## ఈ నెల 18న సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ శోభ యాత్ర

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16 :*

ఈ నెల 18న మణుగూరు మండల కేంద్రంలో సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ మహరాజ్ జయంతి సందర్భంగా శోభ యాత్ర నిర్వహిస్తున్నట్లు బుధవారం మండల గౌడ సంఘం నాయకులు దొంతగాని కరుణాకర్ గౌడ్ తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని గౌడ సంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ శోభ యాత్ర విజయవంతం చేయాలని అన్నారు. ఉదయం 10 గంటలకు సురక్షా బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు, అక్కడి నుండి టెలిఫోన్ ఎక్చేంజ్ వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల యుద్ధనౌక సంస్మరణ సభ

*మణుగూరు రూరల్,ఆగస్టు 16 ప్రభాతవార్త:*

మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ తెలంగాణ విద్యార్థి అమరవీరుల స్థూపం వద్ద బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరులోని పలు పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా, ఎంసిపిఐ, బిఎస్‌పి, కుల సంఘాలైన ఎమ్మార్పీఎస్ సామాజిక కార్యకర్తలు నాటి రాజకీయ విద్యార్థి జేఏసి సభ్యులు పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ ఉద్యమంలో మణుగూరు నుండి పాదయాత్ర ప్రారంబించడం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాడు బహిరంగ సభ, అదేవిధంగా 2010లో విద్యార్థి అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారన్నారు. పోరాటాల ద్వారా తెలంగాణ సాధ్యం అని తెలంగాణ నలుమూలల కాలికి గజ్జ కట్టి ఆరుపదుల వయస్సు పైబడిన ఆరోగ్యం సహకరించకున్న తెలంగాణ సాదించేవరకు పోరాటం సాగించిన గొప్ప ఉద్యమకారుని, కళాకారుని త్యాగాలను మరవకుండా ఆయన ఆశయాన్ని ముందుకు సాగించినప్పుడే గద్దర్ అన్నకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్య క్రమంలో నాటి విద్యార్థి జెఎసి నాయకుడు జంపాల శ్రీనివాస్, జీవి, సైదులు, జగ్గన్న, రమేష్, వెంకటరామారావు, శంకరయ్య, సిపిఐ నాయకులు అయోధ్య, లక్ష్మీకుమారి, కాటబోయిన నాగేశ్వరరావు, చందాసంతోష్, నవీన్, సర్పంచ్ బచ్చుల భారతి, ఆలెం కోటి తదితరులు పాల్గొన్నారు.



## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 16 ప్రభాతవార్త:*

పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసిన ఘటన మంగళవారం రాత్రి మణుగూరు ఠాణాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రాజుపేట శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో డీఎస్పీ రాఘవేంద్రరావు ఆదేశాల మేరకు సిఐ. బాలజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై మెరుపుదాడి చేశారు. ఈ దాడుల్లో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా వారి నుండి రూ.7వేల నగదు, ఏడు సెల్ ఫోన్లులతో పాటు ద్విచక్రవాహనం స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినికి గౌతమీ స్ఫూర్తి ఆర్థికసాయం

*అశ్వాపురం,ఆగస్టు16,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని చింతిర్యాలకు చెందిన కుంజా వీరభద్రం కూతురు అనుశ్రీకి రాజస్థాన్‌లోని కోటా ఐఐటీలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు లభించింది. పేదకుటుంబానికి చెందిన విద్యార్థిని అడ్మిషన్ ఫీజు కొరకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు బుధవారం గౌతమీనగర్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆమెకు 15వేల రూపాయలు నగదు అందజేశారు. నగదు అందజేసినవారిలో ఫౌండేషన్ సభ్యులు కె సోమయ్య, ఎం ప్రదీప్, యుకె వెంకటేశ్వర్లు వున్నారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

*అశ్వాపురం,ఆగస్టు16,ప్రభాతవార్త.*



భార్యాభర్తల మధ్య తరచూ జరిగే తగాదాల నేపథ్యంలో మనస్థాపంచెంది యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం రామచంద్రాపురం పంచాయతీలోని సత్యనారాయణపురంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలప్రకారం గౌడ వృత్తి పనులతోపాటు కూలిపనులు చేసుకునే పానుగంటి అశోక్(31)మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరుకు చెందిన యువతిని వివాహం చేసుకోగా వారికి ఇద్దరు అమ్మాయిలు జన్మించారు. భార్యాభర్తల మధ్య తరచూ తగాదాలు జరుగుతుండటంతో భార్య పిల్లలతో పుట్టింటికి వెళ్ళింది. ఇరువురు కోర్టు ద్వారా విడాకులు తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నారని, మృతుడు ఇటీవల కోర్టు వాయిదాకు వెళ్ళి వచ్చినట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం వర్షం కురిసే సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# కంపుకొడుతున్న మూత్రశాలలు...విద్యార్థినుల అవస్థలు

*-ఓల్డ్ఎస్టీ బాలికల ఆశ్రమపాఠశాలలో దుస్థితి ఇది -పేరుకు 40 వాడుకలో కొన్నే..*
*-హెచ్ఎంకే వార్డెన్ బాధ్యతలతో సమస్యలపై నిర్లక్ష్యం*

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని ఓల్డ్ ఎస్టీ బాలిక వసతిగృహ బాలికల పాఠశాలలో మూత్రశాలల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. 400కు పైచిలుకు విద్యార్థినులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న క్రమంలో 40కిపైగా మూత్రశాలలు ఉన్నప్పటికి అన్ని పూర్తిస్థాయిలో పనిచేయక పోవడం శుభ్రం చేసేందుకు సరైన సిబ్బంది లేకపోవడంతో కంపుకొడుతున్నాయి. మూత్రశాలలకు సంబంధించి పైపులైన్లు బ్రక్ కావడంతో నీరు సక్రమంగా పోక కంపుకొడుతున్నాయని ఈ విషయమై పలుమార్లు హెచ్ఎం దృష్టికి సైతం తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వందల సంఖ్యలో ఉన్న విద్యార్థినిలకు అందుబాటులో ఉండాల్సిన మూత్రశాలలకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థినులు



తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనాల్సిన పరిస్థితి నెలకొందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూత్రశాలలను శుభ్రం చేసే సిబ్బంది సైతం సక్రమంగా లేకపోవడంతో మూత్రశాలలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయలేక పోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు మూత్ర శాలలను శుభ్రం చేసేందుకు వినియోగించే ఫినాయిల్, బ్లీచింగ్ వంటివి సక్రమంగా అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హాస్టల్లో నిధులు లేవని అందుకే అందుబాటులో ఉంచలేకపోతున్నామని ఉన్నవాటితో సరిపుచ్చుకోవాలంటూ పేర్కొంటుండటం గమనార్హం. ఏది ఏమైనా వందలాది విద్యార్థినులు నిత్యం వినియోగించే మూత్రశాలలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు ఎప్పటికప్పుడూ శుభ్రం చేస్తూ విద్యార్థినుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి ఆరోగ్యంను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా హాస్టల్లో మూత్రశాలలు అన్నీ బాగానే ఉన్నాయని అధికారులు పేర్కొంటుండటం గమనార్హం. ఇటీవల వసతి గృహాన్ని భాజపా నాయకురాలు హాస్టల్ను సందర్శించిన సందర్భంలో విద్యార్థినులు తన దృష్టికి సైతం సమస్యలను ఏకరువుపెట్టినట్లు పేర్కొనడం చెప్పుకోదగ్గ విషయం





## ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని చేస్తుంటామన్నారు. విద్యారంగ సమస్యలపైపోరాటం చేస్తున్న తమకు విద్యార్థులు చేయూతగా ఉంటున్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యార్థులు సమాజంలో మంచి నడవడికను అలవరుచుకునేలా చదువుపై శ్రద్ధవహించేలా నిర్వహించే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి బంగారు భవిష్యత్తుకై యత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులువినయ్, కళ్యాణన, శశాంక్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథతో నీటి కష్టాలు తీర్చాం: చైర్మన్



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని 20వ వార్డులో దశాబ్దాలుగా ప్రజలు పడుతున్న నీటి కష్టాలను మిషన్ భగీరథతో తీర్చామని ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్రావు అన్నారు. వార్డుల పర్యటనలో భాగంగా బుధవారం 20వ వార్డులో చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని సమస్యలను నేరుగా ప్రజల ఇళ్లవద్దకు వెళ్లి తెలుసుకున్నారు. వార్డులో మిషన్ భగీరథపైప్లైన్ల కోసం తవ్విన రహదారులను త్వరలోనే వేయిస్తామన్నారు. అదే విధంగా పెండింగ్లో ఉన్న ఫించన్లను సైతం వచ్చే దఫాలో వచ్చేవిధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, నాగమణి, ఆర్ఐ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఎస్టీ కుటుంబాలు బీఆర్ఎస్లోకి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: టేకుపల్లి మండలం బేతంపూడికి చెందిన ముప్పై ఎస్టీ కుటుంబాలు భారత రాష్ట్ర సమితి తీర్థం పుచ్చుకున్నాయి. బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ హరిసింగ్నాయక్ వారికి పార్టీకండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా న్యూడెమోక్రసీలో కొనసాగి నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారత రాష్ట్ర సమితిలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలకు సూచించారు. భారసలో కష్టపడే ప్రతి ఒక్కరికి ఫలితం దక్కుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని అర్హతగల ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని దేశంలోనే రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో ముందుందని అన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నేతలు భారసలోకి వలసలు వస్తున్నారన్నారు. బీఆర్ఎస్పార్టీలో ఎస్టీ



నాయకులు ఈర్ల సోమయ్య, సింగబోయిన నాగరాజు, నాన బాలలింగయ్య, బాసన బోయిన రమేశ్, బండారిఇ నర్సయ్య, వెంకటేశ్వర్లుతోపాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మానుకోటకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరుపై హర్షం

*-సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రజాప్రతినిధులు-మానుకోటలో భారీ బైక్ర్యాలీ*






మహబూబాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాకు ఇటీవల హార్టీకల్చర్ డిగ్రీకళాశాల మంజూరు, ఇప్పుడు జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడంతో బుధవారం మమబూబాబాద్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం నుండి నెహ్రుసెంటర్ వరకు భారీ బైక్ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎం కేసీఆర్ చిత్రపటానికి మంత్రి సత్యవతిరాథోడ్, జెడ్పిచైర్పర్సన్ ఆంగోతు బిందు, ఎంపి మాలోతుకవిత, ఎమ్మెల్యే శంకర్నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్రెడ్డిలు గజమాల వేసి పాలాభిషేకం చేశారు. బాణాసంచా పెల్చి సంబరాలు జరుపుకున్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాపై సిఎం కేసీఆర్కే ప్రత్యేక ప్రేమ ఉందని ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసి మానుకోటను విద్యా హబ్గా మారుస్తున్నారని అన్నారు. కళాశాలలో ఈ యేడాదే ఐదు కోర్సులలో 60మంది చొప్పున మొత్తం 300మందికి అవకాశం కల్పిస్తూ అడ్మిషన్లను ( పారంభించుకోవడం సంతోషకరం అన్నారు. నూతన ట్రైబల్వెల్ఫేర్ గురుకులాన్ని ప్రారంభిం చుకున్నామని దానికి అనుబంధంగా ఎంబిఏ కోర్సు ను వారంరోజుల్లో తీసుకోస్తా నన్నారు. జిల్లాలో 500కోట్లతో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఎంతోమంది చదువులకు దూరమయ్యారన్నారు. లాంటి పరిస్థితులకు స్వస్తిచెప్పి మానుకోటను జిల్లాగా చేసి విద్యాకేంద్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందన్నారు. గతంలో జిల్లా విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని ఇప్పుడు జిల్లాలోనే ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది నాయకులు బిఆర్ఎస్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు ఎవరు సహించరన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ చేస్తూ రైతులకు అండగా నిలిచారన్నారు. జిల్లాలో 300పడకల ఆసు పత్రిలో ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందిస్తు న్నామన్నారు. మానుకోటకు ఇన్ని చేసిన సిఎం కేసీఆర్కు జిల్లా ప్రజలు రాబోయేఎన్నికల్లో అండగా ఉండి రుణం తీర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ హై వోల్టేజితో గృహోపకరణాలు దగ్ధం..





చింతలపాలెం ఆగస్ట్ 16 ప్రభాతవార్త: విద్యుత్ హై వోల్టేజితో మండలపరిధిలోని దొండపాడు గ్రామంలోని సుమారు 100 ఇండ్లలో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కలగట్ల రామిరెడ్డి, కలగట్ల నాగిరెడ్డి, పందిరి శ్రీనివాసరెడ్డి వీరి గృహాలతో పాటు ఒక సారిగా 100 గృహాలకు హై వోల్టేజి కరెంటు సరఫరా అయింది. దీంతో పలు గృహాలలో విద్యుత్ బల్బులు పేలిపోయాయి. ఫ్రిజ్లు, టివిలు, ఎలక్ట్రానిక్ సామాగ్రి కాలిపోయాయి. స్థానికులు అప్రమత్తమై ట్రాన్స్ఫార్మర్ల వద్ద విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. గృహోపకరణాలు కాలిపోవడంతో ఆర్థికంగా సుమారు అన్ని గృహాలకు సంబంధించి రూ.40 నుండి రూ.50లక్షల రకు నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## వాసవి క్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య మహా అన్నదానం



**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 16 ప్రభాతవార్త**

వాసవి వనితా క్లబ్‌ల సేవా కార్య క్రమాలలో భాగంగా బుధవారం నేరేడుచర్లలో ప్రధాన కూడలి వద్ద అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందు సాంప్రదాయం ప్రకారం అమావాస్య రోజు అన్నదానం అత్యంత విశిష్టత కలిగిన కార్య క్రమంగా భావించి దాతల సహకారంతో సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, వాసవి వనితా క్లబ్‌ల అధ్యక్షు లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, కందిబండ హరిబాబు, తడకమళ్ల పరమేశం, కందిబండ సురేష్, గరిణె వాసు, పోతుగంటి సత్యనారాయణ, గజవెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపాలి



**జ మేళ్ళచెరువు ఆగస్ట్ 16 ప్రభాతవార్త**

మండలంలోని మంగలికుంటతండాలో బుధవారం రూ.6 లక్షల మండల పరిషత్ నిధులతో పురవీధుల సిమెంట్ రోడ్డు పనులను ఎంపిపి కొట్టె



పద్మసైదేశ్వరరావు ప్రారంభించారు. ఎంపిపి మాట్లాడుతూ తండాలను అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూ పాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిపిని స్థానిక ప్రజా ప్రతినిధులు పూలమాలలలతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, సర్పంచ్ భూక్య రవినాయక్,బండి రామకృష్ణతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రంగరాజుకు ఉత్తమ అవార్డు




**జ మేళ్ళచెరువు ఆగస్ట్ 16 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన అభివృద్ధి సమావేశంలో పంచాయితీరాజ్ ఏఈ రంగరాజుకు ఉత ్తమ అవార్డు లభించడం పట్ల అన్ని శాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేసిరంగరాజును అభినందించారు. పలు అభివృద్ధి కార ్యక్రమాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సే న్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, గాయం గోపిరెడ్డి, అన్నిగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాలొ ్గన్నారు.

## నల్లబ్యాడ్జీలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా



**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం శాంతియుతంగా నిర్వహిస్తున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి మద్దతుగా స్థానిక ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో శాంతియు తంగా పిడి కార్యాలయం ముందు నిరసన చేస్తున్న వారిని అరెస్టు చేయడం సరికాదని అన్నారు. తమ గోడును అధికారులకు నివేదించు కోవడానికి వచ్చిన వారిని కార్యాలయంలో వెళ్ళకుండా అడ్డుకో వడం బాధాకరమన్నారు. ఏళ్ళ తరబడి వెట్టి చాకిరి చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లపై ప్రభుత్వం ఆలోచించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు ప్రభకరాచా ర్యులు, మాలోత్ రామారావు, సోమరాజు, రాజు, హనుమంతు, జ్యోతి, మల్లేష్, సిసిఓ మహబూబ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రమేష్, ఐఇఆర్‌పిలు రామారావు, లక్ష్మి, మెసెంజర్ శ్రీను, ఫిజియోథెరపిస్ట్‌కిషోర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా గాంధీ చిత్రం ప్రదర్శన



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల లక్ష్మిశ్రీనివాస దియేటర్‌లో బుధవారం గాంధీచిత్రాన్ని ప్రదర్శించారు. భారత స్వాతంత్ర్య ఉత్స వాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జాతీయ భావం పెంపొందించేలా ఉచితంగా గాందీచిత్రంను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశాల మేరకు స్థానిక ధియేటర్‌లో గాంధీ చిత్రాన్ని ప్రదర్శించగా పలు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వీక్షించారు.

## 115క్వింటాళ్ళ రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్న పోలీసులు

### సివిల్ సప్లై అధికారులకు అప్పగింత

**కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

115క్వింటాళ్ళ రేషన్ బియ్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.పండితాపురానికి చెందిన వ్యాపారి కృష్ణయ్య 115క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని కాకినాడకు తరలించే ప్రయత్నం చేస్తుండగా ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న బియ్యం,వాహనంను వారు సివిల్ సప్లై అధికారులకు బుధవారం అప్పగించారు.సింగరేణి మండలం గాదెపాడుకు చెందిన వ్యాపారి 15క్వింటాల బియ్యాన్ని తరలిస్తుండగా కామేపల్లిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మరువక ముందే కేవలం 24గంటల వ్యవధిలోనే పండితాపురంలో 115క్వింటాళ్ళ బియ్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## వజినేపల్లి గ్రామ సర్పంచ్‌గా రాజ్యం ఎన్నిక



**చింతలపాలెం ఆగస్ట్ 16 ప్రభాతవార్త**

మండలపరిధిలోని వజినేపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ నరాల భాస్కర్‌రెడ్డి గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం అందరికీ తెలిసిందే. బుధవారం ఆ గ్రామ ప్రస్తుత ఉప సర్పంచ్ అయిన కందుకూరి రాజ్యంకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు, ఉత్తర్వుల మేరకు సర్పంచ్ ఎన్నిక నియామకపత్రాన్ని పంచాయితీ సె క్రటరీ రమాదేవికి అందించారు. ఇప్పటి నుండి వజినేపల్లి గ్రామ సర్పంచ్‌గా రాజ్యం




## నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా సర్దార్



**దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ సర్దార్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షులు, పొదెం వీరయ్య భద్రాచలంలో నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అందరినీ కలుపుకుపో వాలన్నారు. నూతనంగా నియమితులైన సయ్యద్ సర్దార్ మాట్లాడుతూ నమ్మకంతో ఈ పధవి కట్టబెట్టినందుకు భాద్యతతో పార్టీ అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ప్రచార కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ సోహైల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌ఖాన్, అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, టీపీసీసీ సభ్యులు సున్నం నాగమణిలకు సర్దార్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు ఉపాధ్యాయుడి వితరణ



**దమ్మపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బుధవారం నగదు వితరణగా అందజేశారు. పాఠశాల భౌతిక వనరులు, విద్యార్థుల సంక్షేమ నిధికికి ఫిజికల్ సైన్స్ ఉపాద్యాయుడు వేముల వెంకటేశ్వర్లు రూ.10వేలను విరాళంగా అందజేయనున్నట్లు పంద్రాగస్టు వేడుకల్లో ప్రకటించారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో ఎంఇఓ కీసరి లక్ష్మికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, ఎస్ఎంసి చైర్మన్ డి జ్యోతి, సర్పంచ్ మడకం సుశీల, ఉప సర్పంచ్ జూపల్లి ఉపేందర్ ప్రసాద్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెకు ఇందిరమ్మ బాట



**దమ్మపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

వడ్లగూడెం, ముష్టిబండ గ్రామాలలో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పల్లె పల్లెకు ఇందిరమ్మ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఇంటింటికి తిరుగుతూ ఇందిరమ్మ బాట కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలెం డర్, రూ.4వేల నిరుద్యోగ భృతి, వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4వేల పింఛన్, ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షల సహాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.5లక్షలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, పోడుసాగుదారులందరికి హక్కుపత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, పొదిలి జ్యోతి, కూకలకుంట నాగబాబు, ఎండి జానీ, ఎస్కు షకూర్, చిట్టిబాబు, చిలకా శ్రీను, మచ్చుల పార్వతి, గడ్డం సాయి, రాజా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సమస్యలకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే రాములునాయక్

**కారేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా లావుడ్యా రాములు నాయక్ కే వస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. బుధవారం మాట్లాడుతూ.... ఇండిపెండెంట్‌గా ప్రస్తుత ఎమ్మెల్యే విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరిన వైరా ఎమ్మెల్యే రాములు నాయక్‌కే కేసీఆర్ టీకెట్ ఇస్తారని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ళ తరబడి ఉన్న సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు జఠిలమైన సమస్యలకు పరిష్కారం చూపారని అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, పార్టీలకతీతంగా పనిచేసినట్లు పేర్కొన్నారు. వాస్తవంగా కారేపల్లి మండలంలో చూస్తే ఎన్నో సమస్యలు ఉండేవని, వాటికి గతంలో పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు పరిష్కారం చేయలేకపోయారని, కానీ నేడు ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుండి వాటిని పరిష్కరించేంత వరకు కృషి చేసినట్లు చెప్పారు. మండల పరిధిలోని భాజ్యాతండా గ్రామానికి గతంలో రోడ్డు లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ గ్రామానికి రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇలా మండలంలో అనేక సమస్యలను తీర్చిన నిజమైన నాయకుడు ఎమ్మెల్యేని అన్నారు. చీమలవారిగూడెం, పేరుపల్లి మధ్యలో బుగ్గవాగు ఉండేదని తెలుపుతూ... ఈ ప్రాంత రైతులు పొలాలకు వెళ్ళడానికి ఆ మార్గం ద్వారా వర్షాకాలంలో నడవడానికి ఇబ్బంది పడే వారిని, ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి నిదులు మంజూరు చేయించి బీటీ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు వాగుపై వంతెన పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. గిద్దవారిగూడెం రోడ్డుకు కృషి చేసిన ఎమ్మెల్యే కి ఆ గ్రామవాసులు రుణపడి ఉంటారని అన్నారు. అదే విధంగా రాజకీయాల కతీతంగా స్థానిక ప్రజలు క్యాంప్ కార్యాలయానికి వెళ్ళి ఎమ్మెల్యేతో పనిచేయించుకొన్నారని అన్నారు. కొందరు పనికట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.




## దాతల స్ఫూర్తితో చిన్నారికి చేయూత



**కారేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబంలో జన్మించి చిరు ప్రాయంలోని మాటలు రాక, వినికిడి లోపంతో అవస్థలు పడుతున్న చిన్నారి వైద్య ఖర్చులకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న బాధ్యత కులుంబాన్ని మేమున్నాం అంటూ వీకేర్ సంస్థ వారి స్నేహితులు ముందుకు వచ్చి రూ. లక్ష 30వేలు ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింరగేణి మండలం, కొత్త కమలాపురం గ్రామంకి చెందిన పొనుగోటి శివ మహేశ్వరిల పెద్ద కుమార్తె 3ఏండ్ల పాప వినికిడి లోపంతో పాటు మాటలు రాకపోవడం వల్ల చిన్నారిని తల్తిదండ్రులు వైద్యులకు చూపించగా వారు వైద్యులు పరిక్షించి సర్జరీ ద్వారా లోపాలను సరి చేయవచ్చని తల్లిదండ్రులకు తెలిపారు. పాపరేషన్ ఖర్చుల క్రింద రూ. 6లక్షలు ఖర్చు అవుతాయని తెలిపారు. కాగా ఆర్థికంగా అంత పైకము చెల్లించి వైద్య సేవలు అందించలేని స్థితిలో బాధిత కుటుంబం సీఎం రిలిప్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకున్నారు. కాగా ప్రభుత్వం రిలీఫ్ ఫండ్ కింద రూ. 4.50లోలు మంజూరు చేశారు. అయితే మిగతా పైకం కోసం దాతలు ఎవరైనా ఆర్థికంగా సహకరిస్తారని కుటుంబ సభ్యులు నిరీక్షిస్తున్నారు. ఈ క్రమంలో సమాచారం తెలుసుకొని చలించిన వీకేర్ సంస్థ సభ్యుల మిత్రులు గౌరవ్‌శర్మ, చరణ్‌ప్రిత్‌సింగ్‌లు కలిసి రూ. 60వేలు సమకూర్చారు. దీంతో రూ. 1,30,000లక్షల చెక్కును బుధవారం చిన్నారి తల్లిదండ్రులు పొనుగోటి శివ మహేశ్వరీలకు అంజదేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు వీకేర్ సంస్థ వారి స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారి ఆపరేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులకు ధైర్యం కల్పించారు.

## ఎస్సైగా ఎంపికైన కళ్యాణికి సన్మానం





**కారేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** సింగరేణి మండల కొత్త కమలాపురం గ్రామంలో బుధవారం గ్రామ నివాసి కేతారపు కళ్యాణి తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఎస్సై సెలక్షన్స్‌లో సివిల్ ఎస్సైగా ఎంపిక కాగా ఆమెతో పాటు తల్లిదండ్రులైన కృష్ణయ్య, మంజులను జ్యోతిర్మయి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జ్యోతిరమ్మయి సన్మానించారు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాదించవచ్చు అని సివిల్ ఎస్సైగా ఎంపికైనా కళ్యాణి రుజువు చేసిందన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన తన కూతురు ఉన్నత స్థాయిలో ఉండాలనే లక్ష్యంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని కళ్యాణి సాధించినటువంటి విజయానికి ప్రోత్సాహం అందించినటువంటి తల్లిదండ్రుల కృషిని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో వంది ఆడపిల్లలు ఇలాంటి విజయాలను సాధించాలని కోరుకుటున్నానని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకుంటూ సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ శ్రీనునాయక్, కారేపల్లి సంత మాజీ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మజీద్‌పాష, మల్లేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ముసలిమడుగు పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత



**వైరా,ఆగస్ట్16,ప్రభాతవార్త:** ముసలిమడుగు గ్రామంలో గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్‌ను చింతనిప్పు కృష్ణార్జున్‌రావు, మాలతి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ సర్పంచ్ చింతనిప్పు ఉషారాణికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతనిప్పు ఉషారాణి గ్రామ ప్రజలతో కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు కరుణాకర్‌రావు, చింతనిప్పు నర్సింహారావు, షేక్ మొహిద్దీన్, తడికమళ్ళ నాగేశ్వరరావు, బాబు, గోపాలరావు, రామక్రిష్ణారావు, సామినేని గోపాలరావు పాల్గొన్నారు.

## 19న జరిగే జర్నలిస్టుల ఫోరం సభకు రండి



**వైరా,ఆగస్ట్16,ప్రభాతవార్త:** ఈ నెల19న హైదరాబాద్‌లో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందా కృష్ణమాదిగ అధ్యక్షతన జరిగే జర్నలిస్టుల ఫోరం సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుండి మాదిగ జర్నలిస్టులు తరలిరావాలని జర్నలిస్టు ఆదూరి ప్రభాకర్ అన్నారు. వైరాలోని ఎన్‌విఎస్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ 19న జరిగే ఖమ్మం జిల్లా నుండి వైరా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగ జర్నలిస్ట్ సోదరులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్నేపల్లి క్రిష్ణ, మోదుగు వినోద్‌కుమార్, గోవిందు, బాబురావు, కాకాటి వినోద్, గుండ్ల నరేష్, నందిగామ మనోహర్, నాగేశ్వరరావు, శ్రీను, సురేష్, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**వైరా,ఆగస్ట్16,ప్రభాతవార్త:** వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములునాయక్ గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పంచాయతీ కార్మికులకు జీవితభీమా రూ. 5లక్షలు ప్రకటించిన సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్మికులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములునాయక్‌తో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి పావని, పసుపులేటి మోహన్‌రావు, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, సిరిపురం సర్పంచ్ ప్రసన్నాంబ, మోరంపూడి బాబు, గన్నవరం సర్పంచ్ విజయలక్ష్మి, మచ్చా బుజ్జి, యువజన విభాగం నాయకులు జవ్వాజి నాగరాజు, చల్లా సతీష్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కొణిజర్ల మండలంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు పోట్ల శ్రీను, చిరంజీవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాములునాయక్ సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ వారికి పార్టీ కండువ కపిప పార్టీలోకి ఆహ్వానించారు.

## రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**వైరా, ఆగస్ట్16, ప్రభాతవార్త:** వైరా మండల పరిషత్ సమావేశం ఈ నెల18న మధ్యాహ్నం 2గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవికుమార్ తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు వేల్పుల పావని అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధిత శాఖల అధికారులు అందరూ పాల్గొనాలని ఎంపిడివో కార్యాలయంలో ఓ ప్రకటనలో తెలిపారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



**కారేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కారేపల్లి ఎస్సై బి రామారావు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థులకు కారేపల్లి పోలీసులు సహకారంతో 2వాలీబాల్ కిట్లను కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అందజేశారు. ఎస్ఐ పి రామారావు మాట్లాడుతూ.... మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. నేడు విద్యార్థులకు ప్రత్యేకంగా కొంత సమయం ఆటలకు కేటాయించి ఉత్తమ క్రీడాకారులుగా రూపుదిద్దుకునేందుకు అద్యాపక సిబ్బంది కృషి చేయాలన్నారు. విద్యార్థులు ప్రధానంగా ఖాళీసమయాల్లో సెల్ ఫోన్లను వినియోగించుకండా ఆటలపై దృష్టి సారిస్తే మంచిదని సూచించారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులు జాతీయస్థాయి ఆటల పోటీలలో మంచి ప్రతిభను కనపరుస్తూ ఉత్తమ క్రీడాకారులుగా తయారవుతున్నారు. విద్యార్థుల క్రీడల్లో రాణిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు16, ప్రభాతవార్త**

సెకండ్ ఏఎన్ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఏఎన్ఎంలు దార్ల జ్యోతి, అశ్విని, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్‌లు డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దారు కార్యాలయం ఎదురుగా సెకండ్ ఏఎన్ఎంలు నిరవదిక సమ్మె చేపట్టారు.. గత 15సంవత్సరాలుగా ఏఎన్ఎంలు విదులు నిర్వహిస్తూ శ్రమదోపిడికి గురవుతున్నామన్నారు. సమాన పనికి సమానవేతనం అమలు చేయాలన్నారు. సమ్మె నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం ఆలోచించకపోతే తగిన గుణపాఠం అనుభవించక తప్పదన్నా రు. సెకండ్ ఏఎన్ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయకపోతే పోరాటా లను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, నసిమా, కవిత, యాకమ్మ, రాములమ్మ, సునిత, పార్వతి, స్నేహలత, విజయ, జ్యోతి, అరుణ, చింతకుంట్ల వెంకన్న, పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

## - చెన్నూరు సొసైటి లో 551 మంది రైతులకు ఋణమాఫీపట్ల హర్షం...

*కల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెన్నూరు సొసైటి అధ్యక్షులు పాలెపు రామారావ అన్నారు.మండల పరిధిలోని చెన్నూరు సొసైటి పరిధిలో సొసైటీ ద్వారా ఋణాలు పొందిన లబ్దిదారులు ఒక్కొక్క రైతులో ఆనందోత్స హాలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఋణపడి ఉంటామని, వారు మళ్ళీ తెలంగాణ రాష్ట్రాన్ని పాలించడానికి కేసీఆర్ రావాలని అంటూ వారు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. రైతుల బాధను ముఖ్యమంత్రి బాధగా అనుకుని వెంటనే రైతు ఋణమాఫీ చేయటంతో రైతుల్లో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఋణమాఫీలు చేశారంటూ రైతుల్లో ప్రతి ఒక్కరు మళ్ళీ సత్తుపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కావాలని, వారి హయాంలోనే సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని, మళ్ళీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని రైతులు కోరారు. చెన్నూరు సొసైటీలో ఋణం పొందిన సభ్యులు ఋణం మాఫీ అయిన లబ్దిదారులు మొత్తం 551 మందికి గాను ఋణమాఫీ అయిన రూపాయిలు మొత్తం రూ .1,22,26,50500/లు. ఈ సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాల సొసైటి సభ్యులు శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకు, సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అందులో భాగంగా చెన్నూరు సొసైటి అధ్యక్షులు పాలెపు రామారావు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. చెన్నూరు సొసైటీ పరిధిలో ఎన్నడూలేని విధంగా ప్రస్తుతం సొసైటి చైర్మన్ పాలెపు రామారావు హయాంలో ఇన్ని మాఫీలు కావడం పట్ల రైతులు పాలెపు రామారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## దాతలు ఆదుకోరూ..!

*కల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*



కల్లూరుకు చెందిన ఒంటరి మహిళ బైరి సరిత వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది. ఇటీవల తనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్రూంలో నివాసముంటూ ఒంటరి మహిళ పింఛన్‌తో కడు పేద దయనీయ స్థితిలో జీవనం సాగిస్తుంది. బైరి సరితకు గత నాలుగు నెలల క్రితం క్యాన్సర్ వ్యాధి సోకి హైద్రాబాద్‌లోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల అవసరాలకు, వైద్య ఖర్చులకు డబ్బుల్లేక, ఆదుకునే వారు లేక నిరుపేదరికంతో కొట్టుమిట్టాడుతుంది. ఈమెకు ఒక్కగానొక్క కుమార్తె స్థానిక గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయాన్ని కోరుతూ ఎదురుచూస్తుంది. సహాయం చేయాలనుకునే వారు బైరి సరిత ఫోన్ నెంబర్ 889 7723 962 కు ఫోన్ పే చేయాలని, దాతలు స్పందించి సహాయాన్ని అందించాలని బైరి సరిత వేడుకుంటుంది.

## అనుమతుల్లేకుండా విచ్చలవిడిగా పురుగుమందుల వ్యాపారాలు



*తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడిలో పట్టుబడ్డ నీలం తిరుపతిరావు విచ్చలవిడిగా పురుగు మందులు విక్రయాలు జరుపుతున్నారని ఆయనకు ఈ వ్యాపారం కొత్తేమీ కాదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, పూనాటి పిచ్చయ్యలు ఆరోపించారు. నకిలీ మందులు అమ్మటం అలవాటుగా మారిందని గతంలో రామానుజవరం, ముద్దునూరు, మల్లారం గ్రామాల్లో నకిలీ మిరపనారు అమ్మిన సంఘటనలో పెద్దమనుషులు సెటిల్మెంట్ చేసి బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించారని గత పది సంవత్సరాల నుండి వివిధ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తల్లాడ సొసైటి పరిధిలోని మల్లవరం గ్రామంలో 792 మంది రైతుల వద్ద రూపే కార్డులు మాయం చేసినందుకు రూ. 3 లక్షలకు పాల్పడ్డ నేటి వరకు వారిని అరెస్టు చేయలేదని ఆరోపించారు. అయితే తిరుపతిరావుకు అధికార పార్టీల నాయకుల అండదండలు ఉండటం వల్లే అతని వ్యాపారం నడుస్తుందని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల వెంకటేశ్వర్లు, భూక్య అంజయ్య, కాపా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన కొండూరు



*సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జేష్ఠ లక్ష్మణరావు ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ కిష్టారం గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి బుధవారం లక్ష్మణ్‌రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లక్ష్మణ్‌రావు మంచి వ్యక్తిత్వంగల మనిషి అని, మంచి మిత్రుడిని కోల్పోయామని కొండూరు ఈ సందర్దంగా దిగ్భ్రాంతి చెందారు.లక్ష్మణ్‌రావుకు నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, కాటేపల్లి కిరణ్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కార్యవర్గ సభ్యులుగా కూసంపూడి

*సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కార్యవర్గ సభ్యులుగా కూసంపూడి రవీంద్ర నియమితులై య్యారు. ఈ మేరకు ఆగస్టు 1న అప్పటి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఇట్టి నియామక పత్రాన్ని అందజేసినట్లు కూసంపూడి రవీందర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కూసంపూడి రవీంద్ర మాట్లాడుతూ ప్రస్తుత అధ్యక్షులు కిషన్ రెడ్డి తన సీనియార్టీని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర స్థాయి ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుడిగా నియమించి వైరా నియోజకవర్గ ఎన్నికల బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి సమర్ధవంతంగా నిర్వహించి రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు అలాగే తన నియామకానికి కృషి చేసిన మాజీ రాజ్య సభ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, సహకరించిన జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## జేవీఆర్ కళాశాలలో లక్ష్య నిర్దేశంపై అవగాహన సదస్సు



*సత్తుపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు అధ్యక్షతన లక్ష్య నిర్దేశం పై బుధవారం ఎస్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విభాగాధిపతులైన డి. బంగారి, కె. మధు



లు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాల భౌతిక శాస్త్రోపన్యాసకులు టి.జీవన్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పానెం రామచద్రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో నూతనంగా ప్రవేశం పొందిన మరియు తృతీయ సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు తమ లక్ష్యాన్ని ఎంచుకునే మార్గం గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాల భౌతిక శాస్త్రోపన్యాసకులు టి. జీవన్ కుమార్ మాట్లాడుతూ బాల్యం నుండి విద్య ముఖ్యమైన లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని వయసుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ లక్ష్యానికి అనుకూలమైన వనరులను సక్రమ మార్గంలో ఉపయోగించుకుంటూ ఉన్నతమైన గమ్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. రాంబాబు, డా. వి. వినోద్ కుమార్, కె. రవి కుమార్, రాజ్యలక్ష్మీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత



*తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త*

పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయటం అభినందనీయం అని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ మారెళ్ళ మమతలు అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల, నిమ్మగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 160 మంది విద్యార్థులకు మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో 600 నోట్ పుస్తకాలను బుధవారం ఎంపిపి, సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉద్యోగులంతా కలిసి తమ ఆదాయం నుండి కొంత భాగాన్ని హైద్రాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసినటువంటి మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా అందజేయటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోవిందు విజయలక్ష్మి, ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పోలూరు వెంకటేశ్వరరావు, మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

*తల్లాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త*

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా



రమాకాంత్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వనిగండ్ల మాధవరావులు ఇటీవల జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో కాలు విరిగి ఇబ్బంది పడుతున్న మండల పరిధిలోని కేశవాపురం గ్రామానికి చెందిన రావూరి ఏసును బుధవారం పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చావా నాగేశ్వరరావు, వనిగండ్ల వెంకటేశ్వరరావు, చావా శేషగిరి, వనిగండ్ల కృష్ణమూర్తి, మన్నేపల్లి రామారావు, ఉప సర్పంచ్ రావూరి ఇజ్రాయిల్, కట్టా రామారావు, కట్టా శ్రీనివాసరావు, మాగంటి దేవదానం, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

# మంజూరుకు కృతజ్ఞతగా విద్యార్థుల ర్యాలీ

### విద్యార్థులతో కలిసి పాల్గొన్న కందాల

ప్రభాతవార్త ఖమ్మం రూరల్ : ఆగస్టు 16

పాలేరు నియోజకవర్గంలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేసిన సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు పాలేరు ఎంఎల్‌ఎ కందాల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. రూరల్ మండలం పెద్ద తండానుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు భారీగా



ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎంఎల్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పాలేరు నియోజకవర్గానికి ఇంజనీరింగ్, నర్సింగ్, ఫిషరీస్, పాలిటెక్నిక్ కాలేజీలు మంజూరు



చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మనిషి విద్య జీవితంలో చాలా ముఖ్యమైందని, విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనేదే తల్లిదండ్రుల కల అని అన్నారు. 40 ఏండ్ల నుంచి తాను ఏటా నలుగురు పిల్లలను చదిస్తున్నానని, విద్య ప్రాముఖ్యత గుర్తించిన వారిలో తాను ఒకడని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో చదువుకునే ప్రతి విద్యార్థికి ఏదో ఒక సాయం చేస్తానని అన్నారు. నియోజకవర్గానికి వచ్చిన కాలేజీల్లో మన పిల్లలే ఎక్కువ సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో ఉన్న రోడ్డు పూర్తి చేయిస్తానని, మున్నేరుపై మరో బ్రిడ్జి త్వరలో మంజూరు అవుతుందన్నారు. రైల్వే లైన్ వల్ల పాలేరు నియోజకవర్గ రైతులకు ఇబ్బంది ఉండదని, ఆందోళన చెందవద్దని అన్నారు. రాజకీయాల కోసం ఒకరిద్దరు ఏవోవో మాయ మాటలు చెప్పినా నమ్మొద్దన్నారు. వేరే రాష్ట్రాలు, వేరే ప్రాంతాల నుంచి వచ్చి కేవలం



రాజకీయ అవసరం కోసం చెపేనప మాటలు పట్టించుకోవద్దన్నారు. ఎవరేమి చేస్తున్నారో యువత ఆలోచించి రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ఆదరించాలని కోరారు. ఈ ర్యాలీలో ఎంఎల్ఎ మనువడు ప్రియాన్ష్ బాబు, ప్యార్థి సంఘాల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగి ఉత్తమ సేవలు అందిస్తేనే ప్రజల మన్ననలు పొందుతాడు...: కందాళ

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగి ప్రజల మన్ననలు పొందుతాడని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బుధవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం ఎంపీడీవోగా సుమారు నాలుగున్నర సంవత్సరాలు విధులు నిర్వహించి ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాధించిన ఎంపీడీవో బానోత్ జయరాం నాయక్ బదిలీపై సత్తుపల్లి ఎంపీడీవోగా వెలుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ప్రస్తుత ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో ఎంపీడీవో జయరాం ఎంత కృషి చేశారని ఆయన అన్నారు. ఆయన ఎక్కడ పని చేసినా ప్రజలకు



మంచి చేస్దారని, అలాంటి ప్రభుత్వ ఉద్యోగులు పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో పనిచేయటం ఎంతో అదృష్టకరమని అన్నారు. అనంతరం ఎంపీడీవో జయరాం నాయక్‌కు వివిధ శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, పీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఘనంగా ఆయన సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆలస్యం నాగేశ్వరరావు, దేవరం దేవేందర్‌రెడ్డి, రామసహాయం హరితరెడ్డి, కొండబాల వెంకటేశ్వర్లు, బండ్ల విజయ సురేషన,



గడ్డికొప్పుల రాజు, హలవత్ జ్యోతి, శ్రీనివాస్, మట్ట కృష్ణారావు, మాజీ రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ, నామ ప్రసాద్, వీరబోయిన మౌనిక శ్రీనివాస్, తహాశీల్దార్ పిల్లి రాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, పులుగుజ్జు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహాశీల్దార్ నర్సింహారావు, ఏపీవో నర్సింహారావు, ఏపీఎం అలివేలు మంగ, వంచర్ల సత్యనారాయణరెడ్డి, ఏనుగుల మాలతి, శ్రీధర్, కార్యదర్శులు బాలాజీ, వినోద్, యాకయ్యర, సాలె ఉపేందర్, రామ్‌లాల్, యలమద్ది రమేష్, రమ్య, సోనాలి మాధవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించిన తహాశీల్దార్ శివయ్య

కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:



గృహలక్ష్మి పధకం దరఖాస్తులను వేగవంతంగా పరిశీలన చేయాలని తహశీల్దార్ టి.శివయ్య కోరారు. కామేపల్లి మండలం ఊట్కూర్ గ్రామంలోదరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అదే విధంగా కామేపల్లిలో కూడా గృహాలక్ష్మీ పధకం కొరకు ధరఖాస్తు చేసుకున్న వారి వద్దకు వెళ్లి పరిశీలన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పెంద్ర అనిల్‌కుమార్, రవి, తహాశీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ మోసం రవి, రికార్డు అసిస్టెంట్ కన్నమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో టీకాల నిల్వ కేంద్రం తనిఖీ



కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో టీకాల నిల్వ కేంద్రాన్ని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సీహెచ్ రమణ బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పర్యవేక్షించారు. టీకాల నిల్వ స్దితి, ఉష్ణస్దితి, వివిఎమ్, ఓపెన్ వైల్ పాలసీలను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. తాళ్ళగూడెంలో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమంను, రికార్డులను పరిశీలించి క్షేత్రస్దాయిలో టీకాలు అర్హులైన వారందరికి అందినది...? లేనిది...? పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.చందన, సీహెచ్‌ఓ సుధారాణి, హెచ్‌ఇఓ బి.దూప్‌సింగ్, హెచ్‌ఎస్ ఎం.రాజు, ఫార్మాసిస్ట్ సిరాజ్‌బేగం, ఎఎన్‌ఎంలు తాటి తులసి, ఎల్.చిన్ని పాల్గొన్నారు.




## ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం



నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:

కోనాయిగూడెం గ్రామం నందు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరం విజయవంతమైంది. ఈ పశువైద్యశిభిరంను ఆగ్రామ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ ప్రారంభించారు. ఈ శిభిరంలో దాదాపు 500 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు, నట్టల నివారణ మందులను పంపిణీ చేసారు. ఈ శిభిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకటం వలన పాల ఉత్పత్తి తగ్గుతుందని, పశువులలో ఈడ్చుకు పోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. వీటి నివారణ కోసం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఆయన చెప్పారు. అలాగే, తెల్ల పశువులకు ముద్దచర్మ వ్యాధి టీకాలు వేయించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరబాబు, వెటర్నరీ అసిస్టెంట్ టి.మురళీ, గోపాలమిత్రులు పాండురంగయ్య, నరేష్, రైతులు మేకల వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి తపాలా బీమా చెక్కు అందజేత

నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:



ఇటీవల కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన జాల శివబాబు మృతి చెందడంతో నామిని అయిన తల్లి జాల లింగమ్మకు బుధవారం నేలకొండపల్లి సబ్‌పోస్టాఫీసు నందు రూ.3లక్షల 28వేల 8వందలు తపాలా బీమా చెక్కును సబ్ పోస్టుమాస్టర్ చామకూరి మల్లయ్య అందచేసారు. మృతుడు జాల శివబాబు గతంలో గ్రామీణ తపాలా కార్యాలయంలో జీవిత బీమా చేసారు. మృతుడు శివబాబు మృతి చెందడంతో నామిని అయిన తల్లి జాల లింగమ్మకు బీమా చెక్కును అందచేసారు. సబ్ పోస్టుమాస్టర్ చామకూరి మల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తపాలా జీవిత బీమాలో చేరి కుటుంబానికి భరోసాగా నిలవాలని ఆయన చెప్పారు. గ్రామీణ తపాలా కార్యాలయంలో ఖాతాలు ప్రారంభించి అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్‌ను పొందే సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం, కొరట్లగూడెం బిపిఎంలు పి.వంశీ, కే.గోవిందరావు, బోదులబండ, రాజేశ్వరపురం ఏబిపిఎంలు ప్రణయ్, బి.రాకేష్, ఈడి పేకర్ గడిపల్లి శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మారతమ్మకు నివాళులు అర్పించిన డాక్టర్ రామచంద్రనాయక్

కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:



కామేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఎన్నమాల మారతమ్మ మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకుని ఆమె పార్ధివ మృతదేహాన్ని ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్ బుధవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్, సీనియర్ నాయకులు కొర్ర రాములు, మండల కాంగ్రెస్ నాయకులు మాలోతు బావుసింగ్, గండు సాగర్, మాజీ సర్పంచ్ కొర్రద్వాలి, మహిళా నాయకురాలు ఎన్నమాల సుశీల తదితతరులు పాల్గొన్నారు.

# రోడ్లు అస్తవ్యస్తం..!

**భద్రాచలం, ప్రభాతవార్త :**

**భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు హస్తవ్యస్తంగా తయారయ్యి వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. ప్రధానంగా మసీదు, పాతమార్కెట్, సూపర్‌బజార్ రోడ్లు, యూ.బీ రోడ్డు, టెంపుల్ రోడ్డు, ఐటిడిఏ రోడ్డు వంటి పట్టణంలోని ప్రధాన రహదారులు శిథిలావస్థకు చేరి వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి. ముఖ్యంగా ఇటీవల భద్రాచలం పట్టణంలో భారీస్థాయిలో నిర్వహిస్తున్న నూతన గృహాలు, వ్యాపార భవనాలకు అవసరమగు అండర్‌గ్రౌండ్ పైపులైన్‌ల నిర్మాణాల్లో రహదారులను తవ్వి పైపులైన్‌లు వేసి వాటిపై తూ .. తూ .. మంత్రంగా మట్టి పోసి వదిలేస్తున్నారు. మరికొంతమంది వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలంగా ఉండేటట్లుగా రోడ్లను మలుచుకుంటున్నారు.**



**-ప్రమాదాల బారిన ద్విచక్ర వాహనదారులు**

**-విధులను మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది**

**-రోడ్ల మరమ్మతులకు ముందుకు రాని గుత్తేదారులు : కార్యదర్శి**

పట్టణంలో ప్రధానంగా సిమెంట్ రోడ్లను నిర్మించి అనేక సంవత్సరాలు కావస్తున్నా .. వాటికి సంబంధించి ఎర్త్ వర్క్‌లు చేయకపోవడంతో సిమెంట్ రోడ్డు నిర్మాణంలో రోడ్డుకు, రోడ్డుక మధ్య జాయింట్‌లు పెరిగి పెద్ద పెద్ద కాల్వలుగా తయారై వాహనాలు పూర్తిగా ఆ కాలువలోకి దిగి పోతున్నాయి. దీనితో ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. అదేవిధంగా అనేకచోట్ల నాసిరకపు నిర్మాణాల వలన రోడ్లు పెద్ద పెద్ద గుంతలమయంగా మారాయి. మిషన్ భగీరథ పైపుల నిర్మాణాల సమయంలో రోడ్లను తవ్వి పైపులైన్‌లు వేయడం జరిగింది. కానీ అట్టి తవ్వకాలను కాంక్రీట్‌తో పూడ్చకుండా తాత్కాలికంగా మట్టితో పూడ్చడంతో రోడ్లతో పాటు డ్రైనేజీలు కూడా ధ్వంసం అయ్యి కొద్ది పాటి వర్షం పడిందంటే డ్రైనేజీ వాటర్ రోడ్లపై పారుతూ దుర్వాసనలను వెదజల్లుతున్నాయి. ఇంత జరుగుతున్నా పంచాయతీ సిబ్బంది ఇంటర్‌నల్ రోడ్లు, డ్రైనేజీలు నిర్వహణ కార్యక్రమాలు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**-విధులను మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది**

గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఇండ్లు నిర్మించాలంటే గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలి. అదేవిధంగా పంచాయతీ రోడ్లను కట్ చేసి పైపులైన్‌లు ఏర్పాటు చేసుకోవాలంటే పంచాయతీకి ధరఖాస్తు చేసుకుని పంచాయతీ నిబంధనల ప్రకారం కార్యదర్శి అనుమతితో అట్టి పనులు నిర్వహించాలి. అవసరమైన చోట రోడ్లపై స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయమని గ్రామ పంచాయతీ అధికారులకు ధరఖాస్తు చేసుకోవాలి. కానీ భద్రాచలం గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యపు దోరణి వలన ఇంటి నిర్మాణం కొరకు కానీ, రోడ్లు కటింగ్‌ల విషయంలో కానీ, స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయడం విషయంలో కానీ, రోడ్లుపై మెటల్, ఇసుక, ఇటుక వంటి మెటీరియల్ స్టాక్ చేయడం విషయంలో కానీ ఇటీవల నూతన నిర్మాణదారులు పంచాయతీ అధికారులు అనుమతి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వాళ్ళ ఇండ్ల ముందు స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయడం వలన అనేకమంది వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. పైపులైన్‌ల కోసం మిషన్ భగీరథ, గృహ నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా రోడ్లను డ్రైనేజీలను తవ్వడం వలన అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయి. అదేవిధంగా నూతన నిర్మాణాలు సమయంలో నిర్మాణాలకు అవసరం అయిన మెటీరియల్ నిల్వ ఉంచడానికి ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకోకుండా రోడ్లపైనే దిగుబడి చేసి నిర్మాణం పూర్తి అయ్యే వరకు రోడ్లను ఆక్రమిస్తున్నా పంచాయతీ అధికారులు కానీ, ట్రాఫిక్ పోలీసులు కానీ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.



**-రోడ్ల మరమ్మత్తులకు ముందుకు రాని గుత్తేదారులు .. కార్యదర్శి**

పంచాయతీ పరిధిలోని ఇంటర్‌నల్ రోడ్ల మరమ్మత్తులపై స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును ప్రభాతవార్త వివరణ కోరగా ... భద్రాచలం పట్టణ వ్యాప్తంగా చాలా రోడ్లలో ఇటువంటి పరిస్థితి ఉండడం తన దృష్టికి వచ్చిందని ఇట్టి రోడ్లకు ఎర్త్ వర్క్‌లు చేయించడానికి ఎంతోమంది గుత్తేదారులను పిలిచినా స్పందించడం లేదని తెలియజేశారు. అతి త్వరలో పట్టణంలోని ప్రతి రోడ్డుపై ఉన్న గుంతలను, జాయింట్‌లను పూడ్చడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా రోడ్లను ఆక్రమించి నిర్మాణపు మెటీరియల్ నిల్వ ఉంచినా, ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రోడ్లను తవ్వినా, ఎవ్వరు ఇష్టం వచ్చినట్లు వారు తమకు నచ్చిన చోట్ల స్పీడ్ బ్రేకర్‌లను ఏర్పాటు చేసినా పంచాయతీ నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.



# పిల్లలకు ట్రంక్ పెట్టెలేవీ... బెడ్స్ ఇంకా ఇవ్వలేదా..?

**- మీ పిల్లలను, మీ ఇంటిని ఇలాగే అపరిశుభ్రంగా ఉంచుతారా.?**

**- హాస్టల్ అపరిశుభ్రంపై ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం**

**- ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక**

**పాల్వంచ, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**

"మీ పిల్లలను, మీ ఇంటిని మీరు ఇలాగే అపరిశుభ్రంగా ఉంచుతారా... పిల్లలకు ట్రంక్ పెట్టెలు ఇవ్వలేదు... బెడ్స్ ఇవ్వలేదు... హాస్టల్ ఇంత అపరిశుభ్రంగా ఉంటే సిబ్బంది ఏం చేస్తున్నారు... అసలు డ్యూటీలు చేస్తున్నారా... సంతకాలు చేసి వెళ్లిపోతున్నారా... ఇలా ఉంటే పిల్లలు ఏ విధంగా చదువుకుంటారు..." అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులపై ఆగ్రహంవ్యక్తం చేశారు. బుధవారం పాల్వంచ మండలం అంబేద్కర్ సెంటర్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదదిని, విద్యార్థుల రూములను పరిశీలించారు. విద్యార్థులతో ఎలాంటి ఆహారం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని వంటగదిని పరిశీలించారు. రూములకు వైట్‌వాష్ లేదు... ఎక్కడి బూజు అక్కడే ఉన్నాయి... వంట గదిలో అపరిశుభ్రత ఉంది... అక్కడే వంట సామాగ్రి, పక్కనే చెత్త ఉంది... ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాచ్ వర్కులు న్నాయి ఏంటి ఈ దుస్థితి అని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారికి తక్షణమే ఫోన్ చేసి విద్యార్థులకు ఏం సామాన్లు ఇస్తున్నారు.. తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. రిజిష్టర్‌లో నమోదు ప్రకారం విద్యార్థులు ఇక్కడ లేరని, ఎందుకు వ్యత్యాసం వస్తుందని వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషోర్ అనే 8వ తరగతి విద్యార్థిని ఎందుకు బడికి వెళ్లలేదని అడిగి తెలుసుకున్నారు. జ్వరం వస్తున్న కారణంగా వెళ్లలేకపోయానని విద్యార్థి తెలుపగా ఎన్ని రోజుల నుంచి జ్వరం వస్తుందని, ఆస్పత్రిలో చూపించారా లేదా మందులు వేసుకున్నావా లేదా అని అడిగారు. ఇవ్వకపోతే తనకు చెప్పాలని, పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని విద్యార్థికి సూచించారు. వ్యాదులు ప్రబలే కాలమని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. హాస్టేల్ నిర్వహన తీరు అస్సలు బాలేదని, ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్ అని మళ్లీ తాను పరిశృలనకు వస్తానని, మార్పు కనబడకుంటే చర్యలు తీసుకుంటామని వార్డెన్‌ను హెచ్చరించారు. ఎక్కడి నుంచి వస్తారు... ఎందుకు స్థానికంగా ఉండటం లేదు... ఎవరొచ్చినా వార్డెన్ అందుబాటులో ఉండరట అంటూ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైట్‌వాట్ వేయించినట్లు చెప్తున్నారు కానీ ఎక్కడ వేసిన దాఖలాలు లేవని ప్రశ్నంచగా బయట వేయించామని చెప్పగా బయట వేస్తే ఏం లాభం విద్యార్థులుండే గదులకు వేయించాలని ఆదేశించారు. ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ వినయశీల ఉన్నారు.





# సెప్టెంబర్ 1 నుండి 7వరకు అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**కల్నల్ కీట్స్ కె దాస్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్**

**ఖమ్మం, ఆగస్టు 16, ప్రభాతవార్త :**

అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ 2023-24 ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు ఆర్మీ రిక్రూట్‌మెంట్ అదికారి కల్నల్ కిట్స్ కె దాస్ తెలిపారు. ఈ పరీక్ష 2దశలలో జరుగుతుందని, మొదటి దశలో రాత పరీక్ష, ఇందులో ఉత్తీర్ణులైన వారికి 2వ దశలో శారీరక సామర్థ్యం, వైద్య పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాత పరీక్ష ఇప్పటికే పూర్తి అయ్యిందని, 7397 మంది ఈ ఆన్‌లైన్ పరీక్షలో ఎంపికైనారని వీరికి శారీరక, వైద్య పరీక్షలు సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతుందని అన్నారు. బుధవారం డీపీఆర్సీ భవనంలో కల్నల్ కిట్స్ కె దాస్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్‌లతో సమావేశమై ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి అవసరమగు గ్రౌండ్, భద్రత, ఫైర్ పిట్టింగ్, తదితర మౌళిక వసతుల కల్పనకు, ఇతర లాజిస్టిక్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్, పోలీస్ కమీషనర్లతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి మాట్లాడుతూ.... సెప్టెంబర్ 1నుండి 7సెప్టెంబర్ వరకు అగ్నివీర్ ర్యాలీ చేపడతామని అన్నారు. అభ్యర్డుల అడ్మిట్ కార్డులోనే హాజరు తేదీ, సమయం పొందుపరిచామన్నారు. అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో 1.6కి.మీటర్ల రన్నింగ్, పుల్ అప్స్, 8ఫీట్ డిక్, జిగ్‌జాగ్, ఎత్తు, బరువు, ఛాతీ, డాక్యుమెంట్లు, వైద్య పరీక్షలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ. అగ్నివీర్ ర్యాలీకి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుండి 7వరకు అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందని అన్నారు. అభ్యర్డులు అడ్మిట్ కార్డులో సూచించిన తేదీ, సమయానికి హాజరవ్వాలన్నారు. అడ్మిట్ కార్డు, పాస్‌పోర్టు షైజ్ ఫోటోలు, విద్యార్హతల సర్టిఫికెట్లు ఒరిజనల్‌తో పాటు, 2జిరాక్స్ కాఫీలు, అఫిడవిట్, స్థానికత/ నివాస, కమ్యూనిటి/కుల, రిలీజియన్, క్యారెక్టర్, అన్ మ్యారీడ్, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, పోలీస్ వేరిపికేషన్, ట్రైబల్ దృవీకరణలు, మాండేటరీ అని, వీటిని తప్పనిసరిగా వెంట తేవాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్మీ మేజర్ శీతల్ కుమార్, సబ్ మేజర్ శివాజిలాల్, లైజన్ అధికారి వివి నాయుడు, ఎస్ఆర్ పుష్కర్, ఖమ్మం ఆర్డీవో జి గణేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా॥ మాలతి, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్‌ప్రసాద్, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.